# లీడ్ ఇండియా 2020

## 2వ జాతీయ ఉద్యమం

Aap Badho Desh Ko Badhao

" మీ అభివృద్ధి మార్గం "

## మిషన్ 2020 కార్యాచరణ పత్రం




రచన , పరిశోధన

డా. నల్లబోయిన సుదర్శన్ ఆచార్య

నేషనల్ కో–ఆర్డినేటర్

సహాయ పరిశోధకులు :

డా. వై అరుణ్‌కుమార్ ఆచార్య .

డా. గీతా చల్లా


లీడ్ ఇండియా 2020

అభివృద్ధి భారత్ కై 2వ జాతీయ ఉద్యమం

**2020 నాటికి ప్రపంచ యువశక్తిలో నాల్గో వంతు మనదే**

**మాతృదేశాన్ని అగ్రగామి దేశంగా చేసేది ఆ యువకులే !**


e-mail:info@leadindia2020.org Helpline:9247444521 Visit us at:www.leadindia2020.org

# లీడ్ ఇండియా 2020 ఉద్యమ స్ఫూర్తి గేయము

*రచన : ప్రొ॥ యన్.బి. సుదర్శన్ ఆచార్య*

పల్లవి: లీడ్ ఇండియా 2020.... లీడ్ ఇండియా 2020....
స్వర్ణ భారతీ బాటరా యువతరానికే స్ఫూర్తిరా
కలాం కలలు నిజము చేయగా
కదలి ముందుకై సాగరా... సాగరా...॥స్వర్ణ॥
లీడ్ ఇండియా 2020

1. చరణం: చేయి చేయి కలుపరా కదలి ముందు సాగరా
దేశమాత సేవలోనే దేశభక్తి చాటరా
భారతజాతి చరితనే విశ్వచరిత చేయరా
కలాం కలలు నిజము చేయ కదలి ముందుకేగరా ॥స్వర్ణ॥
లీడ్ ఇండియా 2020

2. చరణం భరతజాతి గర్వపుత్ర భయమునింక వీడరా
వ్యక్తి ప్రగతి దేశ ప్రగతి వ్యక్తి యే ఒక శక్తిరా
సంకల్పమె చాలురా అసాధ్యమె లేదురా
కలాం కలలు నిజము చేయ కదలి ముందుకేగరా ॥స్వర్ణ॥
లీడ్ ఇండియా 2020

3. చరణం: యువతచేతిలోనే దేశ ప్రగతి ఉందిరా
యువత తలుచుకుంటె చేయలేనిదేమీ లేదురా
గతమునంత మరువరా గగనమె నీ హద్దురా...
కలాం కలలు నిజము చేయ కదలి ముందుకేగరా ॥స్వర్ణ॥
లీడ్ ఇండియా 2020

4. చరణం: అలనాటి ఉద్యమం క్విట్ ఇండియా పోరాటం
నేటి యువత ప్రగతియె లీడ్ ఇండియా ఉద్యమం
అగ్రగ్రామి భారతీ కలాం కలల వారధీ
కలాం కలలు నిజము చేయ కదలి ముందుకేగరా ॥స్వర్ణ॥
లీడ్ ఇండియా 2020

# 1. మీ ఆరోగ్యం - మీ అభివృద్ధి
## (మీ చేతుల్లో )

**1. <u>నవ్వడం:</u>**

నవ్వడం వలన మన బొడ్డు 72,000 నాడి మండల కేంద్రం. నవ్వడం వలన ఆ కేంద్రం ఒకేసారి చైతన్యవంతం అవడం వలన ప్రతి కణం కదులుతుంది. తద్వారా అన్ని అవయవాలు చురుగ్గా పనిచేస్తాయి.

**2. విశాల దృక్పదం..! ( నేర్చుకునే మనస్తత్వము)**

తెలిసింది నీటిబొట్టంత (నీటిచుక్క) తెలుసుకోవలసింది సముద్రమంత

అందుకే, "Learning is a continuous process": open mind తో ఉండాలి.

**<u>3. సత్య సంధత:</u> (నిజాయితి )** : మనం ఎల్లప్పుడు సత్యం మాత్రమే మాట్లాడాలి. మనం ఏదైతే మాట్లాడుతున్నామో, అది ఆచరించాలి. నీతి, నిజాయితీలు మనిషికి సమాజంలో మంచి గుర్తింపునిస్తాయి.

<u>4.100% నిమగ్నత:-</u>

ఏకాగ్రత:- ఏ పనిచేసేటప్పుడైనా, మీ సర్వేంద్రియాలు ఆ పని మీద నిమగ్నమయ్యేల జాగ్రత్తవహించండమును 100% నిమగ్నత అంటారు.ఆ పనిలో ఆనందిస్తూ,అకుంటిత దీక్షతో,శ్రద్ధగా,ఉత్సాహంగా చేయాలి.దాని వలన 100% ఫలితాన్ని పొందగలుగుతాము.

<u>5.ప్రోత్సాహం:-</u> ప్రతి ఒక్కరినీ మంచి మాటలతో ప్రోత్సహిస్తూ,ఉత్సాహపరచాలి.

# 3.భారత్ నాడు - నేడు - రేపు

"స్వామి వివేకానందుడు" "నేను భారతీయుడనైనందుకు గర్వపడుతున్నాను" అన్నాడు.

ఈరోజు మనలో ఎంతమంది భారతీయులుగా జన్మించినందుకు గర్వపడుతున్నారు? ఒక్క సారి ఆలోచించండి!

<u>విశ్వసాంస్కృతిక నాయకత్వం</u>

- ప్రాచీన భారతీయులంతా "వసుధైక కుటుంబమ్" అనే వైదిక సిద్ధాంతం ప్రకారం జీవనయాత్ర సాగించారు.
- ప్రపంచమంతా ఒకే గ్రామం 'గ్లోబల్ విలేజ్'(Global Village) అనే అత్యాధునిక భావన భారతీయులదే.
- 'లోకాసమస్తా సుఖినోభవంతు' ప్రపంచమంతా సుఖంగా ఉండాలి అని ప్రార్థించారు.
- ధర్మార్థ కామ మోక్షాలను ఆచరించి జీవించడం జీవన సూత్రంగా పెట్టుకున్నారు.
- జీవితకాలం – బ్రహ్మ చర్యాశ్రమం, గృహస్థాశ్రమం, వానప్రస్థాశ్రమం, సన్యాసాశ్రమమనే నాలుగు భాగాలుగా జీవించేవారు.
- సాంఘిక విధానం స్త్రీలను గౌరవించడం.
- వ్యక్తిగత విలువలు 'మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిధిదేవోభవ'.

ఈ విధంగా ప్రాచీన భారతీయులంతా ఐకమత్యంతో జీవించారు. ఈ ఆధ్యాత్మిక భావన, మానవీయ విలువలు, శాస్త్రీయ జిజ్ఞాస వారిని సుసంపన్నులుగా చేసి, భారతదేశాన్ని 'విశ్వగురువు'గా నిలబెట్టాయి.

<u>విజ్ఞాన శాస్త్రంలో నాయకత్వం</u>

- ప్రపంచంలో విజ్ఞాన జ్యోతులు వెలిగించబడక ముందే విజ్ఞానశాస్త్రం, గణితం, ఖగోళం, జ్యోతిష్యం, తత్త్వవేదాంతం అందరికి అందించాం.
- 5వ శతాబ్దంలోనే భాస్కరాచార్యుడు 365 రోజులు అంటే ఒక సంవత్సరం క్యాలెండర్‌కు ప్రమాణాన్ని అందించాడు.
- ఆర్యభట్టు "0" శూన్యాంకం – 'జీరోథియరీ'ని ప్రపంచానికి అందించాడు.
- చరకుడు 2500 సంవత్సరాలకు పూర్వమే ఆయుర్వేద పితామహుడుగా ప్రఖ్యాతి గాంచాడు.
- మహర్షి శుశ్రుతుడు 2600 సంవత్సరాలకు పూర్వమే శస్త్రచికిత్సా పితామహుడుగా పేరు పొందాడు.
- కణాదమహర్షి అణు సిద్ధాంతాన్ని మొదటిసారిగా ప్రపంచానికి అందించాడు.
- ప్రపంచంలోని మొట్టమొదటి విశ్వవిద్యాలయం క్రీ॥పూ॥ 700 సం॥లోనే తక్షశిలలో ప్రారంభించబడి ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన పదివేల ఐదువందలమంది విద్యార్థులకు విజ్ఞానాన్ని ప్రసాదించింది.

<u>ప్రపంచ ఆర్థిక స్థితిలో నాయకత్వం</u>

**గుప్తుల యుగం స్వర్ణయుగమంటాం. వజ్రాలు, రత్నాలు, వీధుల్లో రాశులుగా పోసి అమ్మేవాళ్ళు.**

- చోళులు, పల్లవులు, పాండ్యులు, శ్రీలంక, మలయా, జావా, వియత్నాం, బర్మా దేశాలలో వ్యాపారాలు చేసారు. భారతీయ వలస రాజ్యాలను స్థాపించారు. ఫాహియాన్, హ్యూయన్‌త్సాంగ్ వంటి చైనా చరిత్రకారులు భారత వైభవాన్ని ప్రపంచానికి తెలిపారు.
- 17వ శతాబ్దంలో ఆంగ్లేయులు భారతదేశంలో ప్రవేశించే వరకు ఆర్థిక పరంగా ప్రపంచ దేశాలలో అగ్రస్థానంలోనే ఉన్నాం.

**విడిపోవడం వల్లే పడిపోయాం**

మనలో మనకు ఏర్పడిన అసూయాద్వేషాలు, అంతర్గత కలహాలు, ఆవేశాల వల్ల గత వైభవాన్నంతా కోల్పోయాం.

- అంబి అనే రాజు అలెగ్జాండర్ భారతదేశాన్ని జయించడానికి సహాయపడ్డాడు.
- మహమ్మద్ ఘోరి పృథ్వీరాజును జయించగల్గటానికి కారణం అతని బావమరిదియైన జయచంద్రుని ద్రోహబుద్ధియే.
- పంజాబ్ గవర్నర్ అయిన దౌలత్‌ఖాన్ ఢిల్లీ పాదుషా అయిన ఇబ్రహీం లోడిని ఓడించడానికి బాబరును ఆహ్వానించాడు.

అదే మొగలు సామ్రాజ్యస్థాపనకు కారణమైంది.

---

**మన విద్యా విధానం, సంస్కృతిని ఎలా కోల్పోయాం?**

---

**డా॥ ఎపిజె అబ్దుల్ కలాంగారి మాటల్లో –**

"మూడు వేల సంవత్సరాలుగా విదేశీయులు మనపై దాడి చేసి, మన దేశాన్ని ఆక్రమించుకున్నారు. చివరకు మన మనసులను కూడా జయించారు. అలెగ్జాండర్ మొదలుకొని గ్రీకులు, తురుష్కులు, మొగలాయిలు, పోర్చుగీసువారు, ఫ్రెంచివారు, ఆంగ్లేయులు, డచ్చివారు – ఇలా వీరందరూ వచ్చి మన దేశాన్ని కొల్లగొట్టారు. కాని మనం ఏ ఇతర దేశంపట్ల ఇలా ప్రవర్తించలేదు. ఎవరి భూమినీ ఆక్రమించలేదు. ఎవరి నాగరికతను ధ్వంసం చేయలేదు. మన జీవన విధానాలు, ఆచారాలను ఎవరిపైనా రుద్దలేదు. ఎందుకంటే మనం ఇతరుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను గౌరవిస్తాం కాబట్టి !

## స్వాతంత్ర్యమే ఏకైక జాతీయ లక్ష్యంగా ఏకమైన భారతీయులు

'దేశ స్వాతంత్ర్యం' అనే ప్రధాన లక్ష్యాన్ని సాధించేందుకు తమ తమ ఇతర సమస్యలను, ఆశయాలను ప్రక్కకు పెట్టి కులం, మతం, ప్రాంతం, భాషలకు అతీతంగా అహింసా మార్గంలో పోరాడి ఎన్నో కష్టాలు, పోరాటాలు, త్యాగాల ద్వారా మనం స్వాతంత్ర్యం సంపాదించుకోగలిగాం.

మన ప్రియతమ మాజీ రాష్ట్రపతి డా॥ కలాం గారు 'అభివృద్ధి చెందిన భారతదేశం' అనే లక్ష్యాన్ని ఎంచుకొని పేదరికం, నిరక్షరాస్యత, కులతత్వం, అవినీతి, హింస మొదలైన రుగ్మతలకు అతీతంగా నిజమైన స్వాతంత్ర్యాన్ని సాధించాలని ప్రతిపాదించారు.

స్వాతంత్ర్యం లాంటి జాతీయ లక్ష్యం లేకుండా 70 సంవత్సరాలు గడిచిన నేపథ్యంలో ప్రపంచ దేశాలతో పోల్చుకుంటే నేటి భారతదేశం ఏ స్థాయిలో వుందో తెలుసుకోవడం బాధ్యతాయుత పౌరులుగా మన కర్తవ్యం. చిన్న దేశాలు కూడా అనూహ్యమైన అభివృద్ధిని సాధించాయి.

జపాన్,సింగపూర్,జర్మనీ దేశాల ప్రజలలో 80% మందికి స్వంత ఇళ్ళు, కార్లు ఉన్నాయి. ఈ దేశాల్లో కొన్ని భారతదేశంలోని రాష్ట్రాల కంటే చిన్నవి. ఇటువంటి పరిస్థితుల్లో మనల్ని అభివృద్ధి సాధించకుండా నిలువరించిన శక్తి యేది? కేవలం ఐకమత్యం, దేశభక్తి లేకపోవటమే కదా!

## వ్యక్తి సమస్యలే దేశానికి సమస్యలుగా మారుతున్నాయి.

| వ్యక్తి సమస్యలు | దేశ సమస్యలు |
|---|---|
| 1. సోమరితనం | 1. పేదరికం |
| 2. స్వార్ధం,ఆకర్షణలు,కోరికలు | 2. అవినీతి,లంచగొండితనం |
| 3. అసూయ,ద్వేషం,కోపం | 3. అనైక్యత |
| 4.సిగ్గు, బిడియం,భయం | 4.నిరక్షరాస్యత |
| 5. లక్ష్యం లేకపోవడం | 5.నిరుద్యోగం. |
| 6. శృంగార కల్పనలు,కోరికలు | 6.హెచ్.ఐ.వి ఎయిడ్స్ ,అధిక జనాభా |

**జపాన్ అభివృద్ధి రహస్యం ఏమిటి?**

జపాన్ దేశపు అభివృద్ధి రహస్యం ఆ దేశ ప్రజల ఐకమత్యం, దేశభక్తి. చేసే పనిని గురించి అడిగితే ఒక ఉపాధ్యాయుడు, అధికారి, రాజకీయనాయకుడు ఎవరైనా సరే "నేను జపాన్ అభివృద్ధి కోసం పాటుపడుతున్నాను" అని చెబుతారు.

**భారతీయునిగా జీవించడం ఎలా?**

"నేను భారతీయుడను. నేను మొత్తం భారతీయుడనే. నేను నడిచినపుడు భారతదేశం నడుస్తున్నట్లు భావిస్తాను. నేను మాట్లాడుతున్నపుడు భారతదేశం మాట్లాడుతున్నట్లు భావిస్తాను. నేను గాలి పీల్చినపుడు భారతదేశమే శ్వాసిస్తున్నట్లు భావిస్తాను. నేను భారతదేశాన్ని"

-స్వామి రామానందతీర్థ

**లీడ్ ఇండియా మూమెంట్** :

ఈ 70 సంవత్సరాల భారతదేశంలో 12లక్షల స్వచ్ఛంద సంస్థలు 3 మిలియన్ల ఎన్. ఆర్ .ఐ లు , ప్రభుత్వాలు ఎన్నో రకాలైన పథకాల ద్వారా దేశాభివృద్ధికి కృషి చేస్తున్నాయి. అయినా నేటికి ఇంకా మన దేశం అనేక అసమానతలతో అభివృద్ధి చెందుతున్న దేశంగానే ఉన్నది. కాని అభివృద్ధి చెందిన దేశంగా ఆవిర్భవించలేదు.

మన ప్రియతమ మాజీ రాష్ట్రపతి ప్రజాదక్షుడు ఎ.పి.జే. అబ్దుల్‌కలాంగారు అగ్రగామి భారత్‌కై పిలుపునిచ్చారు.ఆ పిలుపుని అందుకుని డా.ఎన్.బి. సుదర్శన్ ఆచార్యగారు " లీడ్ ఇండియా 2020 – రెండవ జాతీయ ఉద్యమాన్ని" స్థాపించారు. దీని ద్వారా అభివృద్ధి చెందిన భారతదేశం అనే లక్ష్యాన్ని ఎంచుకుని పేదరికం ,నిరక్షరాస్యత, కులతత్వం , అవినీతి, హింస , మొదలైన దుర్గుణాలకు అతీతంగా నిజమైన స్వాతంత్ర్యాన్ని సాధించాలని ప్రతిపాదించారు .

121 కోట్ల మంది భారతీయుల శ్రమ శక్తిని , మేధాశక్తిని సమైఖ్యపరిచి దేశాభివృద్ధికి వాడుకోలేక పోతున్నాం అందుకే అభివృద్ధి భారత్ అనే జాతీయ లక్ష్యాన్ని సాధించడానికి రెండవ జాతీయ ఉద్యమం సాగాలనేది. కలాంగారి ఆశయం . ఆ ఆశయ సాదనకై ఏర్పడినదే లీడ్ ఇండియా 2020 – 2వ జాతీయ ఉద్యమం.

**LEAD** అనగా

| | | | |
|---|---|---|---|
| **L** | = | LEADERSHIP | (నాయకత్వం) |
| **E** | = | EXCELLENCE | (నైపుణ్యం) |
| **A** | = | AWARENESS | (జాగృతి) |
| **D** | = | DEVELOPMENT | (అభివృద్ధి) |

**LEAD** అనగా రాక్షసత్వాన్ని పోగొట్టుకుని దైవాత్వన్ని తెలుసుకోవడం
LOSS OFF EVIL AWARENESS OF DIVINITY

నాయకత్వం అధికారంకాదు –బాధ్యత – సేవకుడే నాయకుడు– ఆచరణే ప్రచారం

లీడ్ ఇండియా 2020, 2వ జాతీయ ఉద్యమం. భారతదేశాన్ని 2020 అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుటకు ఆవిర్భవించిన సంస్థ.

లీడ్ ఇండియా 2020, 2వ జాతీయ ఉద్యమానికి ఆయువుపట్టు రీసెర్చ్ మరియు శిక్షణా కార్యక్రమము: "ఆప్ బడో దేశ్‌కో బడావో" మీ అభివృద్ధే దేశాభివృద్ధి. ఈ కార్యక్రమంలో క్రింది అంశాలు ప్రధానంగా కలవు:

## *"ఆప్ బడో దేశ్‌కో బడావో"*

## 1. జీవితం - లక్ష్య దృష్టి (Life & Vision)

జీవితం అంటే మనిషి పుట్టినప్పటినుండి చనిపోయేవరకు జరిగే ప్రయాణమే.

ప్రతి ఒక్కరి జీవితంలో సుఖదుఃఖాలు, గెలుపు ఓటములు, లాభనష్టాలు ఇమిడి ఉంటాయి. ఎవరి జీవితం వారికి ప్రత్యేకమైనది. ప్రతి పరిస్థితి ప్రత్యేకమైందే. కాబట్టి అన్నివేళల్లో అన్నింటికీ సిద్ధంగా ఉండాలి.

జన్మానాం నర జన్మ దుర్లభం. 84 లక్షల జన్మలతరువాత మానవ జన్మ లభిస్తుంది.

***'జీవితంలో ఎన్నిసార్లు ఓడిపోయినా గెలవడానికి మరో అవకాశం ఉంటుంది"***

### జీవితంలో కొన్ని నగ్నసత్యాలు

నీటి బుడగలాంటి ఈ జీవితం ఎప్పుడు పోతుందో తెలియదు. 'పుట్టేటప్పుడు ఒంటరిగానే పుడతాము - పోయేటప్పుడు ఒంటరిగానే పోతాము'

మనుషులు డబ్బు, అధికారం, కీర్తి అనే కోరికలతో సతమతమౌతారు. జీవితంలో డబ్బుతో అన్ని కొనగలమా?

డబ్బుతో ఆహారాన్ని కొనగలము, కాని ఆకలిని కొనగలమా?
డబ్బుతో నిద్రపోవడానికి కావల్సిన పట్టుపాన్పును కొనగలము, కాని నిద్రను కొనగలమా?

డబ్బుతో మంచి పుస్తకాన్ని కొనగలము, కాని విజ్ఞానాన్ని కొనగలమా?

ఎంత డబ్బు, ఎంత హెూదా సంపాదించామని కాదు. ఏం సాధించామని ప్రశ్నించు కోవాలి. ప్రపంచం గుర్తించే గొప్ప లక్ష్యాన్ని పెట్టుకొని ఎన్ని అవరోధాలు ఎదురైనా ఆ లక్ష్యాన్ని సాధించి జీవితాన్ని సార్థకత చేసుకోవాలి.

### జీవితంలో గెలవడానికి ప్రధానమైన మూడు అంశాలు

**<u>1. జీవితంలో గెలవడానికి ఆత్మస్థైర్యం కావాలి.</u>**

విజయం కోసం ప్రయాణించే దిశలో ఎన్నో అవరోధాలు ఎదురు అవుతాయి.

వాటిని ఎదుర్కొని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్ళాలి.

**<u>2. జీవితంలో గెలవడానికి నేర్చుకునే గుణం కావాలి.</u>**

అన్ని విషయాలు ఒక్కరికే తెలియవు కాబట్టి కొత్త విషయాలు నేర్చుకునే గుణం కావాలి.

**<u>3. జీవితంలో గెలవడానికి పరస్పర సహకారం కావాలి :</u>**

అన్ని పనులు ఒక్కరే చేయలేరు కాబట్టి పరస్పరం ఇతరుల సహకారం పొందుతూ ముందుకు వెళ్ళాలి .

**జీవిత లక్ష్యం:** "లక్ష్యం లేని జీవితం గమ్యం లేని పడవ ప్రయాణం లాంటిది". నీ లక్ష్యం నక్షత్రం అయితే కనీసం చంద్రుడినైనా చేరుకోగలవు. మీరు ఎంచుకునే ఆ లక్ష్యం "ఎండిన ఆకు"లా కాకుండా "గురిపెట్టిన బాణం"లా ఉండాలి. లక్ష్యం పెద్దదిగా పెట్టుకోవాలి.

**లక్ష్యం నిర్దేశం:**

నీ లక్ష్యాన్ని నువ్వు ఏర్పరుచుకుంటే దానిని నేరవెర్చుకునే బాధ్యత నీదే అవుతుంది. శర్ధ, పట్టుదల, నిరంతరం శ్రమించే తత్వం, జీవితాంతం నేర్చుకునే గుణం ఆలోచన శక్తి, ఇవన్నీ మీ జీవితాంతం అభివృద్ధి చెందడానికి ఉపయోగపడతాయి.

నీ లక్ష్యం **SMARTY** గా ఉండాలి.

| | | | | |
|---|---|---|---|---|
| **S** | = | **Specific** | = | నిర్దిష్టంగా. |
| **M** | = | **Measurable** | = | గణించే విధంగా. |
| **A** | = | **Achievable** | = | సాధించగలిగేలా |
| **R** | = | **Reality/Reachble** | = | వాస్తవానికి దగ్గరగా, చేరుకునే విధంగా |
| **T** | = | **Time Bound** | = | నిర్దిష్ట సమయం. |
| **Y** | = | **Your own** | = | నీ సొంతమైనది. |

<u>**సమయం విలువ :**</u>

ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఏది సాధించాలన్నా వారికి ఉండేది రోజుకు 24 గం॥ల సమయమే.

<u>సమయం విలువ తెలుసుకోండి:-</u>

| | | |
|---|---|---|
| ఒక సంవత్సరం | : | పరీక్షలో ఫేలయిన విద్యార్థిని అడగండి. |
| ఒక నెల | : | నెల జీతంపై ఆధారపడే ఉద్యోగిని అడగండి. |
| ఒక వారం | : | వారాంతపు మ్యాగజీన్ సంపాదకుడిని అడగండి. |
| ఒక రోజు | : | రోజు వారి కూలీలలను అడగండి. |
| ఒక గంట | : | పరీక్ష వ్రాస్తున్న విద్యార్థిని అడగండి. |
| ఒక నిమిషం | : | రైలు లేదా బస్సు మిస్సైన ప్రయాణీకుడిని అడగండి. |
| ఒక సెకండు | : | ప్రమాదం తప్పించుకున్న వారిని అడగండి. |
| ఒక మిల్లి సెకండు | : | ఒలంపిక్ మెడల్ చేజార్చుకున్న ఆటగాడిని అడగండి. |
| కార్యాచరణ | : | మీరు మీ జీవిత లక్ష్యానికి ప్రణాళిక ఈ విధంగా తయారు చేసుకోండి. |

| లక్ష్యాలు | తేదీలు | రోజు | నెల | సంవత్సరం |
|---|---|---|---|---|
| 1. నీ ప్రస్తుత లక్ష్యం | | | | |
| 2. నీ మధ్య కాలిక లక్ష్యం | | | | |
| 3. నీ జీవిత లక్ష్యం | | | | |
| 4. ఇతర లక్ష్యాలు | | | | |

ఇలా ఒక గంట.........., ఒక రోజు..........ఒక సంవత్సరం.......2020 నాటికి.............. నీ జీవితాంతం ఒక స్పష్టమైన ప్రణాళిక వేసుకో.

**"గొప్ప కలలకు సాహసించు, సాధించడానికి కృషి చేయి"**

**Home Work: Vision and Action plan till 2020**

**Students Activities:**

1. **జీవిత లక్ష్యం వ్రాయండి.**
2. **లక్ష్యాన్ని అద్దం మరియు నోట్ పుస్తకాలపై అంటించుట.**
3. **డైరీ వ్రాయుట**
4. **లక్ష్య సాధనకు అవసరమైన వనరులను సమకూర్చుట.**
5. **అనుకరించు, సాధించు.**
6. **10 సం॥ ప్రణాళిక తయారు చేసుకోవటం**

# 2. విద్య, ఉద్యోగ, వ్యాపార అభివృద్ధి నైపుణ్యాలు
(Education, Employment & Entrepreneurial Skill Development)

21st century requires people with all skills

## విశ్వనాయకత్వ నైపుణ్యాలు ఎందుకు ?

నేటి మన దేశ జనాభాలో 55 % మంది 25 సం॥ ల లోపు వయస్సు వారు అందులో 34% ప్రజలు 15 సం॥ల లోపు వారు. 2020సం॥ నాటికి పనిచేసే సగటు భారతీయుని వయస్సు 29 సం॥రాలు ఉంటుంది. అదే అమెరికన్లు, యురోపియన్లు సగటు వయస్సు 60సం॥లు ఉంటుంది. కాబట్టి ప్రపంచంలోని అన్ని దేశాలు మానవ వనరుల కోసం మన వైపు చూస్తాయి. రాబోయె 5సం॥ ప్రపంచంలో 1/3 వంతు ఉద్యోగులు మన భరతీయులే ఉంటారని ప్రపంచబ్యాంకు ఒక పరిశోధన ద్వారా తెలిపింది.

## విద్య, ఉద్యోగ, వ్యాపార అభివృద్ధి నైపుణ్యాలు

విద్యార్థులలో వారి జీవితానికి అవసరమైన గ్లోబల్ స్కిల్స్‌ను (విశ్వనాయకత్వ నైపుణ్యాలు) పెంపొందించడానికి ఇవి ఉపయోగపడతాయి.

**1. స్వీయ అవగాహన**

మన చుట్టూ జరుగుతున్న అభివృద్ధిని గమనించుకుంటూ స్వీయ అధ్యయనం ద్వారా, కృషి, పట్టుదలతో జీవితంలో సొంతంగా అభివృద్ధి చెందటాన్ని స్వీయా అవగాహన అంటారు. ఎవరైతే తనను తాను తెలుసుకుంటారో తను ప్రపంచాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకుంటారు.

**S .W.O. T** అనలైసిస్ చేసుకోండి

**2. శాస్త్రీయ జిజ్ఞాస (Scientific Temper)**

ఆసక్తితో కొత్త దనం కోసం ఆలోచనలు, ఊహా, సృజనాత్మక జ్ఞానాన్ని పెంపొందించుకోవటానికి ప్రతి విషయాన్ని ఎందుకు ? ఏమిటి? ఎప్పుడు ? ఎక్కడ ? ఎలా ? అనే ప్రశ్నల ద్వారా పరిశీలించడమే శాస్త్రీయ జిజ్ఞాస.

**3. ప్రయోగాత్మక విద్య:**

మనం చదివే చదువుల్లో చెప్పడం ఎక్కువగా ఉంటుంది. కానీ చేసి నేర్చుకోవటం తక్కువగా ఉంటుంది.

అందువల్ల ప్రతి పనిని ప్రయోగ పూర్వకంగా చేసి నేర్చుకోవడమే ప్రయోగాత్మక విద్య అంటారు.

చదవడం ద్వారా 10%

చర్చిండం ద్వారా 50%

ప్రాక్టీస్ ద్వారా 75%

బోధన ద్వారా 90%

**4. సమగ్ర అవగాహన:**

ఏదేని విషయం గూర్చి, అన్ని కోణాలలో తెలుసుకొని ఉండుటయే సమగ్ర అవగాహనగా చెప్పవచ్చు. .

**సమగ్ర అవగాహనకు దోహదపడే అంశాలు:** చదవడం, వినడం, చర్చించడం ప్రతిరోజు చర్చ, సెమినార్లు మొ॥లగు వాటిలో పాల్గొనటం.

**5. భావ వ్యక్తీకరణ (Communication Skills)**

తనకు తెలిసిన విషయాన్ని ఇతరులకు అర్థమయ్యే విధంగా తెలియజేయడమే భావ వ్యక్తీకరణ.

చక్కగా మాట్లాడటం అనేది విశ్వనాయకత్వానికి కావలసిన అతి ముఖ్యమైన నైపుణ్యంగా చెప్పవచ్చు.

**భావ వ్యక్తీకరణ మూడు రకాలు :**

1) సందర్భోచితంగా, క్రమపద్ధతిలో మాట్లాడటం
2) అర్థవంతంగా వ్రాయడం
3) మనోభావలు ప్రతిబింబించేలా చిత్రాలు గీయటం

***స్టేజ్ ఫియర్‌ని అధిగమిద్దాం.***

1. దీర్ఘశ్వాస తీసుకోండి
2. లీడ్ ఇండియా చెప్పండి.
3 స్వీయ పరిచయం – పేరు, తరగతి, గ్రామం చెప్పటం
4. చక్కటి ఉపోద్ఘాతం

   (కథ, ఆట, పాట, హాస్యం, ప్రశ్న, నినాదం స్లోగన్, గణాంకాలు,చార్ట్ చూపించడం మొ॥ వాటి ద్వారా మాట్లాడటం ప్రారంభించటం)
5. భావ వ్యక్తీకరణ
6. మంచి ముగింపు
7. అందరినీ చూస్తూ మాట్లాడడం
8. ధైర్యంగా మాట్లాడటం
9. దృశ్యశ్రవణ బోధనోపకరణాలు ఉపయోగించటం.

   (బ్లాక్‌బోర్డ్, చార్ట్స్, పోస్టర్స్, బ్యానర్స్, పుస్తకాలు, కంప్యూటర్ ప్రజంటేషన్స్ మొ॥)
10. పునఃశ్చరణ (చెప్పిన ముఖ్యమైన విషయాలను చివరలో వివరించడం)
11. ఒకే దగ్గర నిలబడి కాకుండా అటూ ఇటూ కదులుతూ మాట్లాడటం
12. విద్యార్థులందరినీ పాల్గొనేలా చేయటం (ప్రశ్నల ద్వారా)

**చక్కగా మాట్లాడటం:**

ఏ విషయం గురించైనా మన భావాలను, ఆలోచనలను ఎదుటి వారికి అర్థమయ్యేలా మాట్లాడాలి. అంటే చెప్పే విషయం పూర్తిగా మనకు తెలిసి ఉండాలి.

సరళమైన భాషను వాడుతూ, ఎదుటివారికి ……………… SIMPLE గా మాట్లాడాలి.

| | | | |
|---|---|---|---|
| S | = | Suitable. | తగువిధంగా (రసోచితంగా) |
| I | = | Impressing. | ఆకట్టుకునే విధంగా |
| M | = | Modulation. | హెచ్చుతగ్గులు (స్వరంలో) |
| P | = | Pronounciation. | భాషా సరళి |
| L | = | Loud. | గట్టిగా |
| E | = | Enthusiasm. | ఉత్సాహంగా |

***"ఎవరైతే సరిగా వినగలరో వారు మాత్రమే చక్కగా మాట్లాడగలరు".***

**నాయకత్వ లక్షణాలు: "పుట్టుకతో ప్రతి ఒక్క భారతీయుడు నాయకుడు"** అన్నాడు స్వామి వివేకానందుడు.

కాబట్టి ప్రతి ఒక్కరు నాయకులే కదా! నాయకత్వం అధికారం కాదు, బాధ్యత.

**నాయకుడు ఏం చేయాలి?**

- ముందు తనను తాను తెలుసుకుని, లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి.
- తన పనిని కాకుండా అందరి పనిని కూడా తన పనిగా భావించాలి.
- నాయకుడి మంచి ఆలోచనల ద్వారా, మంచి ప్రవర్తన ద్వారా విజయం అనేది సమకూరుతుంది.

## 7. టీం వర్క్ (Team Work) కలిసి పనిచేయడం :

మన శరీరంలో వేరు వేరు భాగాలు కలసి ఒకే శక్తిగా ఎలా పని చేస్తాయో అదే విధంగా టీంవర్క్‌తో కూడా ప్రతి సభ్యుడు నిర్మలమైన మనస్సుతో, స్పష్టమైన అవగాహనతో కలసి పనిచేయడానికే టీం వర్క్.

**కలిసి పనిచేయడం వల్ల లాభాలు**

1. తక్కువ సమయంలో ఎక్కువ పని చేయవచ్చు.
2. ప్రతి పనిని నైపుణ్యంతో చేయవచ్చు
3. అనుకున్న సమయంలో అనుకున్న లక్ష్యం చేరుకోవచ్చు
4. ప్రతి వారిలో కలిసి పనిచేయడం అలవాటు అవుతుంది.
5. ప్రతి వారిలో నైపుణ్యం, ఆత్మ విశ్వాసం పెరుగుతుంది.

Together
Every one
Achieves
More

## 8 ఆంగ్ల భాషా పరిజ్ఞానం :

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచ వ్యాప్తంగా విజ్ఞాన సమాచారం ఎక్కువగా ఆంగ్ల భాషలోనే అందుతుంది. కాబట్టి తప్పనిసరిగా ఆంగ్ల భాషా పరిజ్ఞానం అవసరం.

**ఆంగ్లభాషా ఉపయోగమేమిటి ?**

ఇతరులతో సంబంధాలు ఏర్పరచుకోవడానికి పుస్తక పఠనం చేయటకు, కంప్యూటర్ వినియోగంలో ఆంగ్ల భాషకు ప్రాధాన్యత ఉంది. అందుకే మనమందరం మాట్లాడగలగాలి. చదువ గలగాలి, అర్థం చేసుకోవాలి.

**Tips to speak in English:**

" **no body is perfect in the world**"అనుకుని **so i can make mistakes** అని మాట్లాడటం ప్రారభించాలి " **5 new words a day, English news papers** చదవాలి టి.వి లో **English news** వినాలి

## 9. కంప్యూటర్ పరిజ్ఞానం

కంప్యూటర్ అనేది విజ్ఞాన సముపార్జనకు ఒక ఆధునిక సాధనం. దీనివల్ల ఎంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. ప్రస్తుతం పోటీ ప్రపంచంలో ఉన్నతంగా ఎదగడానికి చదివే చదువుతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం అతి ముఖ్యమైనది.

ఎన్నో విద్యార్హతలు ఉన్నప్పటికీ, దాదాపు అన్నీ కంప్యూటర్ వాడకంతో ముడిపడి ఉన్నాయి. చదువుకు తగిన నైపుణ్యత ఉంటే ***"యువత తమ కలలను నిజం చేసుకోవడం అసాధ్యమేమీ కాదు".*** **గమనిక :** ప్రతి ఒక్క విద్యార్థి ఎవరికి వారు కంప్యూటర్ మెయిల్ ఐ.డి. తయారు చేసుకోండి. మీకు వచ్చే సందేహాలు లీడ్ ఇండియా ద్వారా తీర్చుకోవడానికి acharya@leadindia2020.org కి సమాచారం అందించండి.

" ప్రస్తుత పోటీ ప్రపంచంలో **కంప్యూటర్ రాని వారు నిరక్షరాస్యులే"** ….

## 3. శారీరకాభివృద్ధి (Physical Development)

ప్రతి వ్యక్తి యొక్క విజయానికి ప్రాథమిక సూత్రం సమగ్రమైన మార్గం అతని యొక్క సంపూర్ణ ఆరోగ్యమే.

ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచనం ప్రకారం, ఒక వ్యక్తి "శారీరకంగా, మానసికంగా, సామాజికంగా, ఆర్థికంగా, నైతికంగా సంపూర్ణంగా ఉండగలగడమే ఆరోగ్యం".

పరిపూర్ణ ఆరోగ్యం సాధించడానికి ప్రధానమైన 6 శారీరక ధర్మాలు ఉన్నాయి. అవి

**1. శరీరానికి ఏది లేకపోతే ఏ ప్రాణి శరీరం కొన్ని నిమిషాలు కూడా నిలువలేదు? గాలి**

**ప్రాణధర్మం :** ప్రాణవాయువు ద్వారా ప్రాణశక్తిని పెంచుటే ప్రాణ ధర్మం. ప్రతిజీవి బ్రతకాలంటే శ్వాసక్రియ అవసరం. శ్వాసక్రియ వేగాన్ని బట్టి వివిధ జీవుల ఆయుష్షు ఆధారపడి ఉంది.

ఆరోగ్య సూత్రాలు పాటించుట వల్ల మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆరోగ్యం కలుగుతుంది. శారీరకాభివృద్ధి జరుగుతుంది.

**"దీర్ఘంగా శ్వాస తీసుకో – దీర్ఘాయుష్షు పెంచుకో"**

"ప్రతి రోజు యోగా, ప్రాణాయామం చేయండి – ఆయుప్రమాణాన్ని పెంచుకోండి"

**2. శరీరానికి ఏది లేకపోతే శరీరం కొన్ని రోజులు కూడా బతకలేదు? నీరు**

**నీటి ధర్మం :** నీటి ద్వారా శరీర అంతరంగాలను శుభ్రం చేయడమే నీటి ధర్మం. Stomach is the root cause of all diseases . అంటే సర్వరోగాలకు కడుపులోని మలినాలే మూలము. ప్రతి వ్యక్తి రోజుకి 5 లీటర్ల నీటిని తాగాలి. ప్రతిరోజూ కడుపును కదిలించే వ్యాయామం చేయాలి. ఉదయం నిద్రలేవగానే 1.25 లీటర్ల నీటిని తాగాలి. ఇలా చేయడం వలన జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుంది. తద్వారా ఆరోగ్యంగా ఉంటాము.

**"అధికనీరు సేవించండి – అంతర్ శుద్ధి చేసుకోండి"**

**3. శరీరానికి ఏది లేకపోతే కొన్ని వారాలు కూడా బతకలేము? ఆహారం**

**ఆహార ధర్మం :** సరియైన ఆహారం ద్వారా శరీర ఆరోగ్యాన్ని పొందడమే ఆహార ధర్మం. ఒక ప్రాణి బ్రతకడానికి గాలి, నీరు ఎంత అవసరమో తీసుకునే ఆహారం కూడా అంతే అవసరం.

**"సాత్వికమైన పౌష్ఠిక ఆహారాన్ని తీసుకో శరీర దారుద్యాన్ని పెంచుకో"**

**4. శరీరానికి ఏది లేకపోతే ఉత్సాహంగా ఉండలేము? విశ్రాంతి**

విశ్రాంతి ధర్మం:-

కనీసం ఆరు గంటలు విశ్రాంతి ద్వారా శరీరం పున:శక్తిని తెలిపేదే విశ్రాంతి ధర్మం.

విశ్రాంతి రెండురకాలుగా తీసుకోవాలి:

1. శారీరక విశ్రాంతి
2. మానసిక విశ్రాంతి

మంచి నిద్ర ద్వారా శరీరభాగాలకు, మెదడుకు విశ్రాంతి లభిస్తుంది.

**5. ఇన్ని ఉన్నా ఏ చర్య చేయకపోతే శరీరం ఆరోగ్యంగా ఉండలేదు? విసర్జన**

ఆరోగ్యానికి విసర్జన విశిష్టతను తెలిపేదే విసర్జన ధర్మం. శరీరంలోని అనవసరమైన, హానికరమైన పదార్థాలను తొలగించుకోవడమే విసర్జన ధర్మం.


6. ఏ చర్యా చేయకపోతే శరీరం పూర్తిగా పనిచేయలేదు? వ్యాయామం

**వ్యాయామ ధర్మం:** వ్యాయమం ద్వారా శరీర కదలికలతో ఆరోగ్యం గురించి తేలిపేదే వ్యాయామ ధర్మం. వ్యాయామము మనిషిని ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉంచుతుంది. వ్యాయామము వలన శరీరములోని అన్ని అవయవములు, కణములు ప్రేరేపించబడుతాయి,

**"ఆరోగ్య ధర్మాలను పాటిద్దాం – ఆరోగ్యంగా జీవిద్దాం"**

# 4. మానసికాభివృద్ధి [Mental Development]

శరీరం దానంతట అదే పని చేయలేదు. మనసు ఆదేశం ప్రకారమే పనిచేస్తుంది. శరీరం మనస్సు యొక్క పనిముట్టు మాత్రమే. మనసు ఏమిటి ? ఆలోచనలేమిటి ?




మనసు ఒక ఆలోచనల పుట్ట. సముద్రంలో అలలలాగా మనసులో నిరంతరం ఆలోచనలు వస్తుంటాయి. మనసులోని ఆలోచనలకు జ్ఞానేంద్రియములు ద్వారములు.

**<u>మనసు స్వభావం – లక్షణాలు:</u>**

**<u>1. ప్రత్యేకమైనది</u> (విలక్షణమైనది):** ఏ రెండు మనసులు ఒకేలా ఆలోచించవు, ఏ ఇద్దరు ఒకే దృక్పధం కలిగి ఉండరు. ఇలా ప్రతి ఆలోచనా, దృక్పధం ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ఉంటాయి.

**<u>2. చంచలమైనది:</u>** మనసు ఎప్పుడు ఒకే చోట ఉండదు, ఎప్పుడూ గతం గురించి చింతిస్తుంది. భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతుంది. వర్తమానంలో స్థిరంగా ఉండదు. చంచల స్వభావం కలిగినది మనసు. ఇది ఎల్లప్పుడు మార్పు కోరుకుంటుంది.

**3. తెలిసిన దానిని గురించే ఎక్కువగా ఆలోచిస్తుంది. :**

**ఉదా:** నేను ఈ రోజు ఉదయం 'జిగిబిగి' అనే టిఫిన్ తిన్నాను. అదేంటో చెప్పుకోండి అని ప్రశ్నించాలి. ఎవరు సమాధానం ఇవ్వలేరు. ఎందుకంటే మనసు తనకు తెలియని విషయాలను గుర్తించలేదు.

**<u>మనసు – శక్తులు</u>**

1. ఆలోచనాశక్తి – అనంతమైన ఆలోచనలు చేయగలదు.
2. గ్రహణశక్తి – (అర్థంచేసుకునే శక్తి) ఏ విషయం అయిన అర్థం చేసుకోగలదు.
3. జ్ఞాపకశక్తి – ప్రతి ఆలోచన మనసులో దాగి ఉంటుంది. అట్టి ఆలోచనలు ఎప్పుడైనా, ఎంతైన గుర్తు తెచ్చుకోగల జ్ఞాపక శక్తి కలదు.
4. ఊహాశక్తి – గ్రహించిన దాని ఆధారంగా ఎంతైనా ఊహించ గల శక్తి మనసుకు గలదు.
5. కల్పనా శక్తి– ఏ ఆధారము లేకున్నా కల్పించుకుని ఆలోచించే శక్తి కల్పనా శక్తి.
6. సృజనాత్మక శక్తి – నిత్యనూతనంగా రూపొందించే శక్తి

**<u>మానసికాభివృద్ధి అంటే ఏమిటో తెలుసుకుందాం !</u>**

భావావేశాన్ని అదుపులో వుంచుకుని, విచక్షణా జ్ఞానాన్ని పెంపొందించుకుని, సృజనాత్మకశక్తిని అభివృద్ధి చేసుకుని ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించగల మానసిక శక్తియుక్తులను సాధించడమే మానసికాభివృద్ధి.

మనసును నేస్తం చేసుకోండి మనసు మర్మం తెలుసుకోండి, అర్థం చేసుకోండి. బంగారు భవిష్యత్తుకు మార్గం వెతుక్కోండి. మామూలు మనిషి, సైతం మనిషిగా ప్రపంచం గుర్తుంచుకునే వ్యక్తిగా ఎదుగవచ్చు.

# నీ లక్ష్యాన్ని చేరుకునేలా చేసే రహస్య మార్గదర్శిని

విద్యార్థి పేరు………………… జీవిత లక్ష్యం……………చేరుకునే సం॥……………

| మార్పురహస్యం | మీరు చేయాల్సిన ప్రక్రియ |
|---|---|
| మనస్సు ↓ | మీరు గొప్ప కలలు కనండి. మీకంటూ ప్రపంచం గుర్తించే గొప్ప లక్ష్యాన్ని నిర్దేశించుకోండి ! మనసు ద్వారాలు ఎప్పుడు తెరిచి ఉంచండి! |
| ఆలోచనలు ↓ | మీదైన శైలిలో దూరదృష్టితో, సృజనాత్మకంగా, పాజిటివ్ ఆలోచనలు చెయ్యండి. అనవసరమైన ఆలోచనలు "కాదు, రాదు, అనే నెగటివ్" ఆలోచనలు చేయకండి. |
| కోరికలుగా ↓ | ఎలాగైనా లక్ష్యాన్ని సాధించాలనే ధృడమైన కోరిక ఉండాలి. అన్నిటిలో అగ్రగామిగా, ఆదర్శముగా, నైపుణ్యముగా కొత్త విషయాలు నేర్చుకునే కోరికలను మాత్రమే కోరాలి. |
| మాటలు ↓ | స్పష్టంగా, నిర్దుష్టంగా, సరళంగా, తగినంత సందర్భానుసారంగా, ప్రేమతో, సత్యముగా, హృదయ రంజకముగా నవ్వుతూ మాట్లాడాలి. ఇచ్చిన మాట తప్పకూడదు. |
| పనులుగా ↓ | ఆరోగ్యం, పరిశుభ్రత, విజ్ఞానం, పెద్దలకు ఆనందం కలిగించి, లక్ష్యాన్ని నెరవేర్చే పనులు చేయుట, చదువుట, వ్రాయుట, చర్చించుట. |
| అలవాట్లుగా ↓ | ఏ రోజుపని ఆరోజు పూర్తి చేయుట, మరుసటి రోజు పనుల పట్టిక వేసుకొనుట, చేసేపని ఇష్టంతో, అంకిత భావంతో, పరిశీలనాత్మకంగా చిరునవ్వుతో చేసే అలవాట్లు చేసుకోవాలి. సామాజిక బాధ్యతో చొరవ తీసుకుని నాయకత్వం వహించాలి. |
| ప్రవృత్తులు ↓ | ప్రతి విషయాన్ని ఏమిటి? ఎందుకు? ఎక్కడ? ఎవరు? ఎప్పుడు? ఎలా అని ప్రశ్నించి, పరిశోధించే ప్రవృత్తులు పెంచుకోవాలి. చేపట్టిన పని పూర్తి చేయాలి. ప్రవృత్తులను గుర్తించి నివృత్తి చేసుకోవాలి. |
| గుణాలుగా (శీలం) ↓ | సత్యం, ధర్మం, ధైర్యం, ప్రేమ, క్రమశిక్షణ, ఏకాగ్రత, పట్టుదల తదితర మంచి గుణాలు పెంచుకోవాలి. |
| గమ్యం | పై మార్పులు చేసిన వ్యక్తి లక్ష్యాన్ని సాధించి, తన గమ్యాన్ని చేరుకోగలడు. |

ఆలోచన – ఆచరణ:

మనం ఏదైతే ఒక లక్ష్యంగా నిర్ణయించుకున్నామో మన ఆలోచనలన్నీ ఆ లక్ష్యం చేరుకునే దిశగానే వుండాలి. లక్ష్యసాధనలో ఎన్ని అవాంతరాలు ఎదురయినప్పటికీ లక్ష్యసాధనలో వెనుకడుగు వేయకుండా లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు పోవాలి.

మధురమైన సంగీతాన్ని వినిపిస్తే జింక ఆవైపుగా పరుగులు తీసి అటుగా ఉన్న వలలో పడుతుంది.

దీపాన్ని వెలిగించి పెడితే ఆ కాంతికి కీటకం ఆకర్షితమై వచ్చి మంటలో దహించుకుపోతుంది.

వ్యతిరేక లింగానికి చెందిన ఏనుగుని నిలబెడితే ఆకర్షితమైన

ఏనుగు దాని కొరకు పరుగుల తీస్తూ వచ్చి కందకంలో దిగబడుతుంది

చేపలను పట్టేందుకు గాలానికి చివర ఎరను పెడతాం.

తేనె కుండలో పడి తేనెటీగ మరణిస్తుంది.

మరి మనిషిని దహించే ఇంద్రియ గ్రహణశక్తి ఏది ?

సమాధానం, మనిషి పంచేంద్రియాలకు బానిస

ఆలోచనలకు జ్ఞానేంద్రియాలు తలుపులు లాంటివి.

అంటే జ్ఞానేంద్రియాలు ప్రాణాలకు రెండువైపుల పదునున్న ఖడ్గం వంటివి. మంచికీ, చెడుకీ ఉపయోగించుకోవచ్చు. అయితే మంచికంటే ఎక్కువ తొందరగా చెడు. అలవడుతుంది.

**<u>స్మృతివర్ధిని – డైరీ రాయడం</u>**

స్మృతి అనగా జ్ఞాపకం – వర్ధిని అనగా పెరుగుట. స్మృతివర్ధిని అనగా జ్ఞాపకశక్తిని పెంచుకొనుట.

**<u>డైరీ రాసే విధానం:</u>** స్మృతివర్ధిని చేసిన వెంటనే పై ప్రశ్నల ఆధారంగా డైరీ రాయాలి. తద్వారా నిన్ను నీవు పరిశీలించుకుని నీ తప్పులను సరిదిద్దుకోవాలి.

# 5. సామాజికాభివృద్ధి (Social Development)

"వ్యక్తుల యొక్క సమూహం మంచి చెడుల యొక్క సమాహారమే సమాజం". వ్యక్తులు,కుటుంభాలు,సమాజం అందరి అభివృద్ధే సామాజికాభివృద్ధి అంటాము.

ప్రతి వ్యక్తి అభివృద్ధికి మూలమైన పంచఋణాలు ఈ క్రింది విధముగా వివరించబడినవి.

1. **వారసత్వ ఋణం :**

మన తల్లిదండ్రులు , తాత ముత్తాతలు, పూర్వం అందించిన సేవలు, చేసిన త్యాగాలు ముందు తరాలకు సంబందించినది . తల్లిదండ్రులను సేవించడం , సాంప్రదాయలను పాటించడం అలాగే తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా బ్రతకడం వారి పేరు నిలపడం ఇవన్ని కూడా వారికి ఇచ్చే ఋణాలుగా పరిగణించాలి. అందుకే మాతృదేవోభవ, పితృదేవోభవ అన్నారు.

2. **ఉపాధ్యాయుల ఋణం:**

సంస్కృతంలో ఋషి అంటే ఉపాధ్యాయుడు అని అర్థం అధ్యాపకుడి నుండి మనం పొందే జ్ఞానం అపారమైన విలువ కల్లది. వారు మన పట్ల చూపే ఆదరణ, తీసుకునే శ్రద్ద , చూపే ప్రేమ వారు మనల్ని మనకు మార్గనిర్ధేశం చేయడం మొదలైన అంశాలకు డబ్బు రూపంలో విలువ కట్టలేము. అందువల్ల వారిని మనం కళ్ళకు కనిపించే దేవుళ్ళుగా పరిగణించవచ్చు, అందుకే ఆచార్యాదేవో భవ అన్నారు. వారికి మనం ఋణగ్రస్తులం . వారు బోదించిన విలువలను అనుసరిస్తే ఆ ఋణం తీర్చినట్లే . వారి ద్వారా మనకు లభించిన జ్ఞానాన్ని మరొకరికి అందిస్తేచాలు.

3. **జన్మభూమి ఋణం:**

అమ్మ నాకు ఎక్కడ జన్మనిచ్చిందో అదే జన్మభూమి.పుట్టినప్పటి నుండి పెద్దగా అయ్యే వరకు నాకు మంచి,మర్యాదలు,సాంప్రదాయాలు అన్ని ఈ జన్మభూమి నేర్పుతుంది.ఈ జన్మభూమిలో కుల,మత, భాషా,ప్రాంత విభేదాలు లేకుండా బాలలు భగవత్‌స్వరూపులనుగా భావించి తమ పిల్లలు,పరాయి పిల్లలు అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరు వారికి తోచిన సహాయం చేస్తారు.అభివృద్ధి చెందడానికి ప్రోత్సహిస్తారు.ప్రతి వ్యక్తి జీవితానికి పునాదులు వేసేది జన్మభూమి. ఈ జన్మభూమి ఋణం మనం ఎలా తీర్చుకోగలము?

4. **దేశ ఋణం:**

విద్య,వైద్యం,రవాణా, ఉద్యోగం, వాణిజ్యం,ఆరోగ్యం మాత్రమే కాదు భారతీయ జీవన విధానం సంస్కృతి,సాంప్రదాయాలు.మాతృదేవోభవ,పితృదేవోభవ,ఆచార్యదేవోభవ,అతిధిదేవోభవ వంటి మూలమైన విలువలు భారతీయులందరికి పునాధి.భారతదేశ చరిత్ర త్యాగాలు,సేవలు,విలువలు ప్రత్యేకమైనవి. వీటన్నీటి ద్వారానే మనం అభివృద్ధి చెందుతూ జీవిస్తున్నాము. ఇన్ని ఇచ్చిన మన దేశం కోసం ఏమి చేస్తున్నాము? ఏ విధముగా దేశ ఋణం తీర్చుకుంటాము?

5. **ప్రకృతి ఋణం :**

మన శరీరం పంచభూతాలతో నిర్మితమైనది. మనం బ్రతికేది మరణించేది పంచభూతాలతోనే . గాలి , నీరు, అగ్ని , భూమి, శూన్యం తదితర పంచభూతాలతో మన శరీరం నిర్మితమైనది.పలురకాల జంతువులు, పక్షులు, కీటకాలు, మొక్కలు, వృక్షాలు, నదులు, జలాలు మొదలైనవి మన మనుగడను నిలబెడతాయి. ప్రభుత్వాలు, సమాజాలు, ప్రజలకు లభ్యమైయ్యే వసతులు సహజీవనం చేస్తాయి.అందుకే మనం ప్రకృతికి మనం ఋణగ్రస్తులం దీన్ని మనం భూత ఋణం అంటారు. దేశానికి సేవ చేస్తే ఈ ఋణం తీరినట్లే పైన తెలిపిన ఋణములు ఎందకు ఏర్పడినవి?

మనిషి ఎప్పుడు గొప్పవాడౌతాడు ఇచ్చినప్పుడా ..? పొందినప్పుడా ..? గమనించండి

నేను — ఇచ్చుట / పొందుట

**'ఇవ్వనిదే పొందలేము, ఇవ్వడం ద్వారా మాత్రమే గొప్పవారం అవుతాము అను విషయాలను విద్యార్థుల నుండి రాబట్టాలి."**

**సోషల్ బ్యాలెన్స్ షీట్:**

| | నేను పొందినవి - A | నేను ఇచ్చినవి - B | A-B |
|---|---|---|---|
| తల్లిదండ్రులు | | | |
| ఉపాధ్యాయులు | | | |
| పాఠశాల | | | |
| గ్రామం / సమాజం / దేశం | | | |
| ప్రకృతి | | | |

**ఋణ విముక్తికి నా చర్యలు ,ఋణ విముక్తికి మూలం**

ఇప్పుడు విద్యార్థులను “మీకు ఇవ్వడంలో స్వాతంత్ర్యం ఉందా లేక పొందడంలో స్వాతంత్ర్యం ఉందా?” ఆలోచించండి.

“ ఇవ్వడంలో స్వాతంత్ర్యం ఉన్నది. ”

| | |
|---|---|
| కర్మణా: | అమల్‌సే |
| ↓ | ↓ |
| వాచా | లబ్‌సే |
| ↓ | ↓ |
| మనసా | ఖయాల్‌సే |

**‘త్రికరణ శుద్ధి’ అంటే ఈ మూడు ఒకటిగా ఉండడం. అంటే అనుకున్నది చెప్పండి చెప్పింది చేయండి.**

| **గుణాలు** | **గుణ ఫలితాలు** |
|---|---|
| దైవత్వం అంటే | కేవలం ఇవ్వడం మాత్రమే ఉంటుంది. |
| మానవత్వం అంటే | ఇవ్వడం, పొందడం రెండు సమానంగా ఉంటాయి. |
| రాక్షసత్వం గల మానవులు | కేవలం పొందడం మాత్రమే. |

రాక్షసత్వం నుడి మానవత్వానికి, మానవత్వం నుండి దైవత్వానికి ఎదగాలి. ఇవ్వడం ద్వారా మాత్రమే గొప్పతనం వస్తుంది. ఇవ్వడంలో మనకు స్వాతంత్ర్యం ఉంటుంది. కానీ పొందడంలో లేదు. కావున మనందరికి ఇవ్వడం ద్వారా గొప్పవాళ్ళం అయ్యే అవకాశం

ఉంటుంది.

# 6. మానవతా విలువలు (Human Values)

**'మానవతా విలువలు' అనగా** సత్యం, ధర్మం, నిజాయితీ, త్యాగము, శాంతి, ప్రేమ, క్రమశిక్షణ, అహింస, దానం, ధైర్యం వీటన్నింటిని మానవ విలువలుగా చెప్పుకోవచ్చు.

ఒక పదార్థం విలువ దాని గుణంపై ఆధారపడి వుంటుంది. ఉదాహరణకు చెట్టుకు విలువ దాని పండ్లపైన, చెరుకుకు విలువ దాని రసంపైన, ఎద్దుకు విలువ దాని బలంపైన, అదే విధంగా మనిషికి విలువ వారి గుణాలపైన ఆధారపడి ఉంటాయి.

**విలువలు అనగానేమి?**

మానవుడు తాను తయారు చేసే వస్తువులలో మంచివాటిని గుర్తించటానికి వస్తువులకు ఐ.యస్.ఐ. కంపెనీలకు ఐ.యస్.ఓ. గుర్తులను ఉపయోగిస్తున్నారు.

**పరిశుద్ధీకరణ అనేది పొందుపరిచే ప్రక్రియనా? తొలగించే ప్రక్రియనా?**

విలువ అనేది పరిశుద్ధీకరణ ద్వారా వస్తుంది. అంటే ఇది తొలగించే ప్రక్రియ. ఇదే మార్పుకు మార్గం. ఈ మార్పే విలువలకు మూలం.

**'సత్యం'** అంటే ఉన్నది ఉన్నట్లు, విన్నది విన్నట్లు, చూసింది చూసినట్లు, జరిగింది జరిగినట్లు చెప్పడమే సత్యం.

**సత్యం ఆచరించటం వలన లాభాలేమిటి?**

- నమ్మకం
- ఆత్మవిశ్వాసం
- గౌరవం
- ధైర్యం
- నిర్భయత్వం
- సంతోషం
- ఆనందం

**సత్యాన్ని ఆచరించకపోవటానికి గల కారణాలు :**

1. శిక్ష తప్పించుకోవడానికి
2. పేరు ప్రతిష్టలను, ఆస్తులను కాపాడుకోవడానికి
3. తాత్కాలికమైన లాభాల కోసం
4. స్వార్థం కోసం

**మానవతా విలువలు పెంపొందించుటకు మార్గాలు:**

1. విలువలు బోధించబడవు గ్రహించబడతాయి.
2. ఆచరణ ద్వారా మాత్రమే ప్రచారం.
3. మంచిని చూడు, చెడును వీడు.
4. ఇతరులకు ఆదర్శంగా ఉండాలి.
5. విలువలు ఆచరించిన వారిని గుర్తించి పదే పదే ప్రోత్సహించాలి.
6. త్రికరణశుద్ధిగా పని చేయాలి (అనుకున్నది చెప్పండి, చెప్పిందే చెయ్యండి)
7. నిన్ను నీవు పరిశీలించుకో.


**W** : Words : మాటలు

**A** : Action : పనులు

**T** : Thoughts : మనస్సు – ఆలోచనలు

**C** : Character : గుణము – శీలము

**H** : Heart : హృదయము



ప్రతి క్షణం మీరు మీ మాటలను, పనులను, ఆలోచనలను, గుణములను హృదయమును, నిశ్శబ్దముగా గమనించాలి. దానివలన, విచక్షణా జ్ఞానం పెరుగుతుంది.

**(మానవతా విలువలు శాశ్వతమైనవి)**

**కార్యాచరణ - విద్యార్థులుగా మనం తీసుకోవల్సిన నిర్ణయాలు:**

1. ఇవ్వడం వల్లే నేను గొప్పవాడినవుతాను.
2. సత్యాన్ని ఆచరిస్తాను, ధర్మాన్ని పాటిస్తాను.
3. జాలి, దయతో అందరిని ప్రేమిస్తాను.
4. ఆపదలో ఉన్నవారికి సాధ్యమైనంత సహాయం చేస్తాను.
5. ఇక నుండి ఇవ్వడాన్ని పెంచుకుని, పొందడాన్ని తగ్గించుకుంటాను. మానవత్వం నుండి దైవత్వం వైపు ప్రయాణిస్తాను.
6. ప్రతి పనిని త్రికరణ శుద్ధిగా చేస్తాను.
7. నేను విలువలను ఆచరించి, ప్రచారం చేస్తాను.

# 7. ఆధ్యాత్మిక అభివృద్ధి (Spiritual Development)

**ఆధ్యాత్మికత అంటే**

సర్వమానవ సౌభ్రాతృత్వం,

వసుధైక కుటుంబం భావన,

స్వలాభాపేక్ష లేకుండా ఏ పనికైనా

భగవంతుని కోసం చేస్తున్నాను అనే భావనతో చేయడము, నిరంతరము ప్రజ్ఞతో ప్రేమగా జీవించడమే ఆధ్యాత్మికత.

**ఆధ్యాత్మికాభివృద్ధి అంటే**

భూమిలో నీరు దాగి ఉంది. నీటిలో నిప్పు దాగి ఉంది. నిప్పులో వాయువు దాగి ఉంటుంది. వాయువులో శూన్యం (ఆకాశం) దాగి ఉంటుంది. అలాగే నీ శరీరం మనసుపై ఆధాపరడి పని చేస్తుంది. మనసు ఆత్మశక్తిపై ఆధారపడి ఉంటుంది. ఈ ఆత్మ జ్ఞానాన్ని పొందడమే ఆధ్యాత్మికాభివృద్ధి.

**ఆధ్యాత్మికాభివృద్ధి ద్వారా అనంతశక్తులను అనుభవించు:**

ప్రతి వ్యక్తి ప్రత్యేకం. ప్రతి ఒక్కరూ ప్రత్యేకమైన గుణాలు, లక్ష్యాలతో దీవించబడ్డారు.

**"ఆఫ్ బఢో దేశ్ కో బఢావో"** సిద్దాంతం, ఆధ్యాత్మికాభివృద్ధి ద్వారా సాధ్యమవుతుంది.

మన భారతీయతత్వం "వసుదైక కుటుంబం" అని చెబుతుంది.

ప్రపంచం మొత్తం ఒక్కటే కుటుంబం మనం **"లోకాసమస్తా సుఖినోభవంతు"** అని ప్రార్థిస్తాము.

✳ ప్రతి ఒక్కరిలో ఈ అద్వితీయమైన అనంత శక్తి దాగి ఉంది. నీలో ఉన్నఅనంత శక్తి నీవు చూసే కంటికి, వంటికి, మనసుకి, బుద్ధికి ఆధారం. ప్రకృతికి ఆధారం. అదే పరమాత్మ తత్వం.

✳ ఆత్మ సర్వ శక్తివంతమైనది. ఎవరు ఎంత వరకు ఆత్మ శక్తిని తెలుసుకుంటారో అంత ఆనందంగా ఉంటారు.

**సచ్చిదానంద:–**

| | |
|---|---|
| సత్ | భౌతికంగా ఉన్న స్థితి |
| చిత్ | తెలిసి ఉన్న స్థితి |
| ఆనంద్ | సంతోషం |

కాబట్టి **"సత్‌చితానంద"**ను అనుభవించండి. గొప్ప స్వర్గాన్ని ఆస్వాదించండి.

# 8. జాతీయాభివృద్ధి (National Development - LINC)

"నేను భారతీయుడను. నేను మొత్తం భారతీయుడనే. నేను నడిచినపుడు భారతదేశం నడుస్తున్నట్లు భావిస్తాను. నేను మాట్లాడుతున్నపుడు భారతదేశం మాట్లాడుతున్నట్లు భావిస్తాను. నేను గాలి పీల్చినపుడు భారతదేశమే శ్వాసిస్తున్నట్లు భావిస్తాను. నేను భారతదేశాన్ని"అన్నారు స్వామి రామానందతీర్థ.

**సమాజం అంటే** "వ్యక్తుల యొక్క సమూహం మంచి చెడుల యొక్క సమాహారమే సమాజం"

**సమాజ అభివృద్ధి అంటే** ఒక సమాజం అన్ని రంగాల్లో అన్ని వర్గాల ప్రజలందరు అభివృద్ధి చెందడం అనగా విద్యా, వైద్యం, ఆరోగ్యం, పర్యావరణం, ఉపాధి, ఉత్పత్తి, వ్యవసాయ, పారిశ్రామిక మొదలైన రంగాలలో అభివృద్ధిని సాధించడం.

**సమాజ అభివృద్ధికి ఆటంకాలు**

ప్రస్తుత మన సమాజంలో అభివృద్ధి చోటు చేసుకున్నప్పటికి ఇంకా మరెంతో అభివృద్ధి చెందాల్సి ఉంది. మన సమాజంలో అభివృద్ధికి ఆటంకాలుగా ఈ క్రింది వాటిని పేర్కొనవచ్చును.

1. నిరక్షరాస్యత
2. అవినీతి (లంచగొండితనం)
3. సాంఘీక దురాచారాలు (మూఢనమ్మకాలు, బాలకార్మికత, బాల్య వివాహాలు, వరకట్నం, శిశు హత్యలు)
4. అనైక్యత
5. సంఘ విద్రోహచర్యలు (ఉగ్రవాదం)
6. పర్యావరణ కాలుష్యం
7. పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం
8. వ్యక్తిలో నైతిక విలువలు పతనమవడం
9. మానవ సంబంధాలు దెబ్బతినడం
10. అధ్యయనం పరిశోధన సంస్కృతి లోపించడం మొదలైనవి

నేటి సమాజంలో భావి పౌరులకు ఇవి ఎంతో అవసరం.

**వ్యక్తి అభివృద్ధి:**

ఒక వ్యక్తి తనకు తానుగా తనకు అవసరమైన వస్తువులన్నింటిని, సౌకర్యాలన్నింటిని సమకూర్చుకోగలిగినపుడు వ్యక్తి అభివృద్ధి జరిగిందని అంటాం.

**కుటుంబ అభివృద్ధి:**

పూర్యపుకాలంలో ఉమ్మడి కుటుంబాల నిర్వహణలో భాగంగా ఆ కుటుంబంలో అభివృద్ధి చెందిన వ్యక్తి మిగిలిన కుటుంబ సభ్యుల అభివృద్ధికి పాటుపడేవాడు. కాని నేటి సమాజంలో అభివృద్ధి చెందిన వ్యక్తి కుటుంబ అభివృద్ధి పట్ల ఎక్కువ ఆసక్తి చూపక వ్యక్తిగత అభివృద్ధికే ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది.

**గ్రామాభివృద్ధి :**

ఒక గ్రామం అభివృద్ధి చెందింది అని చెప్పాలి అంటే ఆ గ్రామంలోని సామాజిక ఆస్తులు (పాఠశాల, గ్రంధాలయాలు, ఆస్పత్రులు, ప్రార్థనా స్థలాలు మొ॥నవి) అందరికి అందుబాటులో ఉండాలి.

**సామాజికాభివృద్ధి :**

ఒక గ్రామమైనా, సమాజమైనా, దేశమైనా అభివృద్ధి చెందాలంటే అందరికీ ఉపయోగపడే సామాజిక వనరులు పరిరక్షించుకోవాలి.

**ప్రపంచాభివృద్ధి :**

ప్రపంచంలోని అన్ని ప్రాంతాలు ఒకే విధంగా లేవు. కొన్ని సహజ వనరులను, కొన్ని ఖనిజాలను కలిగి ఉన్నాయి. ప్రపంచం వసుధైక కుటుంబంగా ఇచ్చిపుచ్చుకునే ధోరణి పెంపొంది శాంతి, సౌభ్రాతత్వం పెంపొందాలి.

**సమాజ అభివృద్ధిలో మనవంతు పాత్ర :**

**నిరక్షరాస్యత నిర్మూలన:**

మన చుట్టూ ఉండేవారంతా చదవడం, రాయడం చేయగలిగేలా చూడాలి. అవసరమైతే నిరక్షరాస్యులకు సాయంత్రం పూట చదవడం, రాయడం నేర్పాలి.

**బాలకార్మికల నిర్మూలన :**

బడికి వెళ్ళే మనమంతా బడికి రాని పిల్లలను బడికి వచ్చేలా చేయాలి. పనికి వెళ్ళే పిల్లలతో మాట్లాడాలి. పని చేయించుకొనే యజమానులతో మాట్లాడాలి. బాలకార్మికుల తల్లిదండ్రులతో మాట్లాడాలి. పిల్లల్ని బడిలో చేర్చాలి.

**సంఘవిద్రోహ కార్యక్రమాలు :**బంద్‌లు, ధర్నాలు, రాస్తారోకో వంటి వాటికి దూరంగా ఉండాలి. దేని గురించైనా నిరసన తెలపాలంటే చేసే పనికి ఆటంకం కలుగకుండా, ప్రజలకు ఇబ్బంది కలుగకుండా నిరసన వ్యక్తం చేయడం, నల్లబ్యాడ్జీలు ధరించడం వంటివి చేయండి. ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం జరుగుతుంటే ఎదుర్కోవాలి. పరిరక్షణకై పాటుపడాలి.

**సామాజిక దురాచారాల నిర్మూలన :**

గ్రామాల్లో ప్రధానంగా బాల్యవివాహాల నిర్మూలనకై పాటుపడాలి. అలాగే వ్యక్తిగతంగా మనం వరకట్న దురాచారానికి, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఉంటామని ప్రతినబూని ప్రవర్తించాలి.

**ఉత్తమమైన విలువలు కలిగి ఉండడం :**

సమయపాలన పాటించడం, స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండడం, నిజాయితీ, ధైర్యం, సత్యం, ప్రేమ కలిగి ఉండాలి. నిజాయితీ పెట్టెను నిర్వహించాలి. స్మృతివర్ధిని ఆధారంగా డైరీ రాయాలి.

**మానవ సంబంధాలు మెరుగు పడడం :**

మనం ఎప్పుడు ఇతరులను / తోటివారిని పేరుతోనే పిలవాలి. మనకంటే పెద్దవారిని అన్నయ్య/అక్కయ్య అని సంబోధించాలి. పెద్దలపట్ల గౌరవభావం కలిగి ఉండడం ఎంత ముఖ్యమో, వారి ఆలోచనలను అమలు పరచడం అంతే ముఖ్యం.

**అధ్యయనం, పరిశోధన దృక్పధం కలిగి ఉండడం :**

మనం ఎంత బాగా పుస్తకపఠనం అలవాటు చేసుకుంటే అంతబాగా అభివృద్ధి చెందుతాము. గొప్పవారందరికీ ఉన్న మంచి అలవాట్లలో పుస్తక పఠన ఒక అలవాటు.

**అనైక్యత :**

ఐకమత్యమే మహాబలం. కాబట్టి మనమంతా ఐకమత్యంతో ఉండడానికే లీడ్ ఇండియా క్లబ్బులుగా ఏర్పడింది. మన ఐకమత్యాన్ని చాటేలా సామూహికంగా అందరు పాల్గొనే ఉత్సవాలు, ర్యాలీలు, సభలు, సమావేశాలలో పాల్గొనాలి.

**పర్యావరణ పరిరక్షణ :**

సామాజిక అభివృద్ధిలో అతి ముఖ్యమైనది పర్యావరణ పరిరక్షణ. చెట్లను నాటడం, వాటిని పెంచడానికి "చెట్టు దత్తత" కార్యక్రమం నిర్వహించడం,

**విద్యా ఆరోగ్య కార్యక్రమాల్లో పాల్గొనడం :**

నిరక్షరాస్యత నిర్మూలను, బాలకార్మిక వ్యతిరేక కార్యక్రమాలతో పాటు మన బడికి వచ్చే పిల్లలలో హాజరుకాని పిల్లల ఇండ్లకు వెళ్ళి వారు బడికి సక్రమంగా హాజరయ్యేలా చేయాలి. అలాగే పల్స్‌పోలియో కార్యక్రమం గురించి గ్రామంలో తెలియచేయాలి. వర్షాకాలంలో వచ్చే డయేరియా, మలేరియా,డేంగ్యు వంటి వ్యాధుల పట్ల అప్రమత్తులను చేయాలి. దోమల బెడద నివారణపై చైతన్యపరచాలి.

**<u>సహజవనరుల సంరక్షణ:</u>**

1. నీరు
2. పర్యావరణం
3. పచ్చదనం – పరిశుభ్రత
4. విద్యుచ్ఛక్తి ఆదా

సహజ వనరులకు నిలయం మన భారతదేశం. ప్రతి ఒక్కరు ఉన్న వనరులను పొదుపుగా వాడుకుంటూ భావితరాల వారికి వాటిని అందించాలి. సహజ వనరులను సద్వినియోగం చేసుకోవాలి.

**1. <u>నీరు:</u>** విద్యార్థులకు నీటి పొదుపు అవసరాన్ని తెలియజేయాలి. నీటిని వృధా చేసినట్లయితే ప్రస్తుత తరాలు, రాబోవు తరాలు ఎలాంటి కష్టాలు అనుభవిస్తాయో తెలపాలి.

**2. <u>పర్యావరణ పరిరక్షణ :</u> (Each One Plant 10)** ప్రతి విద్యార్థి ప్రకృతి పట్ల తన బాధ్యతను తెలుసుకొని మొక్కలు నాటుట, పరిసరాలను పరిశుభ్రం చేసుకోవడం చేస్తాడు.

**3. <u>పచ్చదనం – పరిశుభ్రత :</u>**

2 పనికిరాని పాత డబ్బాలు, మట్టి పాత్రలను సేకరించి వానిపై 'చెత్తబుట్ట', 'నన్ను ఉపయోగించండి' మొదలగునవి వ్రాసి వానిలో అనవసర వస్తువులు వేయడానికి ఉపయోగించాలి.

**4. <u>విద్యుచ్ఛక్తి ఖర్చు – పొదుపు</u>**

విద్యుచ్ఛక్తిని పొదుపు చేస్తే విద్యుత్తును ఉత్పత్తి చేసినట్లే. మనకు అవసరం లేదు అనిపించిన వెంటనే విద్యుత్ దీపాల్ని, ఫ్యానుల్ని, ఎ.సి. ఇతర విద్యుత్ ఆధారిత వస్తువులు నిలిపివేయండి.

12 సం॥ పరిశోధన అనంతరం, డా॥ అబ్దుల్ కలాం గారు క్రింది 5 అంశాలలో అభివృద్ధి సాధిస్తే, భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని కనుగొన్నారు.

1. వ్యవసాయం మరియు ఆహార రంగం
2. విద్యా, వైద్యం
3. విద్యుత్చ్ఛక్తి
4. టెలికాం మరియు ఐ.టి. రంగం

**<u>1. వ్యవసాయం మరియు ఆహార రంగం:</u>**

* బయోటెక్నాలజీ, విత్తన శుద్ధి, వ్యవసాయ నిర్వహణ, ఆహార పదార్థాల మార్కెటింగ్
* 78 మిలియన్ల .... \$ 13.6 బిలియన్ల వ్యాపారంతో భారతదేశం ప్రపంచంలో అత్యధిక పాల ఉత్పత్తి

**<u>2. విద్యా – వైద్య రంగం:</u>**

* దేశాభివృద్ధికి విద్యా రంగం పునాది వంటిది.
* విద్యా రంగం ద్వారా 100% అక్షరాస్యత ,ఉద్యోగ కల్పన
* విద్య & వైద్య రంగాలు పరస్పర సంబంధ రంగాలు.
* మిస్సైల్ టెక్నాలజీ. కంట్రోల్ రిజైమ్.. లలో భారత్ తన సత్తాను ప్రపంచానికి **GSLV, Tejas, బ్రహ్మోస్, అగ్ని 5** తదితర రూపాలలో ప్రదర్శించినది.

**3. ఐ.టి. & కమ్యూనికేషన్ రంగం :**

- ✳ భారతదేశం పై రంగంలో ప్రపంచంలో ప్రసిద్ధి గాంచినది.
- ✳ ఐ.టి. సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తారంగా విస్తరించడం
- ✳ 4 మిలియన్ల ఉద్యోగ అవకాశాలు

**4. విద్యుత్ రంగం :**

- ✳ దేశ సామాజిక – ఆర్థిక అభివృద్ధికి విద్యుత్ రంగం కీలకమైనది.
- ✳ రాబోవు 20 సం॥లలో విద్యుత్తు 3 రెట్లు అవుతుంది.
- ✳ 80,000 గ్రామాలకు నేటికీ విద్యుత్ సరఫరా లేదు.
- ✳ బయోమాస్, గాలి, సూర్యశక్తి ద్వారా ఇతరమైన విద్యుత్ ఉత్పాదన

**5. PURA – రక్షణ, మౌలిక సదుపాయాలు & పరిశ్రమలు :**

**PURA (Providing Urban Rural Amenities.)** గ్రామీణ ప్రాంతాలలో క్రింది మౌళిక వసతులు అనుసంధానం కొరకు ఉపయోగపడుతుంది.

1. రవాణా సదుపాయం
2. విద్యుత్
3. టెలికాం అనుసంధానం
4. పరిజ్ఞాన అనుసంధానం
5. మార్కెట్ అనుసంధానం

– వీటి ద్వారా గ్రామ స్వరాజ్యం సాధించవచ్చును.

**యువత అనుసంధానం :**

∗ భారత్ అభివృద్ధి కోసం డా॥ అబ్దుల్ కలాం గారు దూర దృష్టితో విద్యార్థులు,యువత ఉత్తమ పౌరులుగా ఎదుగుటకు 10 సూత్రాల ప్రతిజ్ఞ ప్రతిపాదించారు.

∗ డా॥ ఆచార్య సుదర్శన్‌గారి నాయకత్వంలో లీడ్ ఇండియా 2020, అధ్యయనంచేసి ఆచరించి నిరూపిస్తున్నది.

**విద్యార్థులకు డా॥ ఎ.పి.జె. అబ్దుల్ కలాం గారి పది సూత్రముల ప్రతిజ్ఞ :**

**వ.నె. ప్రతిజ్ఞ**

1. నేను నా చదువును లేదా పనిని నిబద్ధతో నిర్వహిస్తాను. అందులో నైపుణ్యం సాధిస్తాను.
2. కనీసం పదిమంది నిరక్షరాస్యులకు నేటినుంచే తప్పకుండా చదువు చెబుతాను.
3. కనీసం పది మొక్కలు నాటుతాను.అవి చకర్కగా పెరిగి పెద్దయ్యేలా శ్రద్ధ తీసుకుంటాను.
4. గ్రామాలకు, పట్టణాలకు వెళ్తూ కనీసం ఐదుగురిని తాగుడు, జూదం నుండి విముక్తుల్ని చేస్తాను.
5. కష్టాల్లో ఉన్న నా తోటివారి బాధలను తొలగించడానికి నేను నిరంతరం కృషి చేస్తాను.
6. కుల, మత, భాషాపరమైన ఎలాంటి విభేదాలకు నేను ఎంత మాత్రం అవకాశం ఇవ్వను.
7. నేను నిజాయితీగా ఉంటాను. అవినీతి లేని సమాజం ఏర్పడేలా కృషి చేస్తాను.
8. విజ్ఞానవంతుడైన పౌరునిగా ఎదిగేందుకు నేను కృషి చేస్తాను. నా కుటుంబాన్ని సరైన మార్గంలో నడిపిస్తాను.
9. శారీరక, మానసిక వికలాంగులకు నేను మిత్రుడిగా వ్యవహరిస్తాను. వారూ మామూలు వారిగా మారేందుకు సహకరిస్తాను.
10. నాదేశ పౌరుల విజయాలను నేను సగర్వంగా అభినందిస్తాను. పండుగ చేసుకుంటాను.

చేయి చేయి కలుపుదాం
ఉద్యమాన్ని ముందుకు నడుపుదాం
పదండి ముందుకు
భయం ఎందుకు
లీడ్ ఇండియా ఉందిగా
మనందరికి అండగా.

మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన చిరునామా:

**లీడ్ ఇండియా 2020 ఫౌండేషన్**

**లీడ్ ఇండియా భవన్**

**జాతీయ శిక్షణా కేంద్రం**

**శ్రీసీతారామస్వామి దేవాలయం ప్రక్కన**

**అమ్మపల్లి నర్కోడ గ్రామం**

**శంషాబాద్ హైదరాబాద్ -**

**హెల్ప్‌లైన్ - 9247444521**

ఈ మెయిల్ - info@leadindia2020.org

వెబ్‌సైట్ : http://www.leadindia2020.org

లీడ్ ఇండియ 2020 అంటే ఏమిటి ?

వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం సాధించాలనే ఆశయంతో " యువశక్తిని దేశ శక్తి " గా మార్చి 2020 నాటికి అగ్రగామి భారత్‌ను సాధించాలనే లక్ష్యంతో భారతరత్న డా.ఎ.పి.జె. అబ్దుల్ కలాం గారి నాయకత్వంలో డా. ఎన్. బి సుదర్శన్ ఆచార్యగారు రూపొందించిన యువజన జాతీయ ఉద్యమం " లీడ్ ఇండియ 2020 "

లక్ష్యం

దేశంలోని 55% యువతకి దేశ భక్తితో కూడిన నాయకత్వం, శాస్త్రీయ జిజ్ఞాసతో కూడిన విద్య , విలువలతో కూడిన శక్తి, ప్రపంచ పరిజ్ఞానంతో కూడిన నైపుణ్యతలను అందించి , నిరక్షరాస్యత, నిరుద్యోగం, అవినీతి , పేదరికం మొదలైన దేశ సమస్యలు నిర్మూలించి 2020 నాటికి 20 కోట్ల యువతకు శిక్షణ ఇచ్చి ప్రపంచ అగ్రగామి నవభారతాన్ని సాధించడం .

మిషన్ 2020 : మార్పు ప్రతినిదుల ద్వారా శిక్షణా కార్యాక్రమాలను నిర్వహించడం

లీడ్ ఇండియ క్లబ్ ( LINC ) వివరాలు :

క్లబ్ ఎందుకు ?

విద్యాలయ కేంద్రంగా నేటి విధ్యార్థిని , విధ్యార్థులను నవభారత నిర్మాణానికి తోడ్పడే భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడానికి అవసరమైన లక్ష్యాలను ఏర్పరచుకునేలా వాటిని సాధించేలా విధ్యా, వృత్తి నైపుణ్యాలను అందించడం ద్వారా ప్రతి విధ్యార్థిని విశ్వనాయకత్వానికి మానవవనరులుగా తీర్చిదిద్దడానికి లీడ్ ఇండియ క్లబ్ LINC తోడ్పడుతాయి.

బృందాల ఏర్పాటు :

లీడ్ ఇండియ క్లబ్‌లో మొత్తం 14 మంది **LICA** ఉంటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్లబ్ చైర్మన్‌గా ఉండి, ఆసక్తిగల ఇద్దరు ఉపాధ్యాయులను ఇద్దరు పేరట్లను వైస్ ఛైర్మన్‌గా 7,8,9,10 తరగతులలోని విధ్యార్థులలో ప్రతి తరగతి నుండి ఇద్దరు చొప్పున 14 మందిని మార్పు ప్రతినిదులుగా నియమిస్తారు. ఈ 14 మంది విధ్యార్థులను పాఠశాల అభివృద్ధికి వివిద కార్యాక్రమాలు నిర్వహించుటకు బృందానికి ఇద్దరు చొప్పున 7 బృందాలుగా విభజించడం జరుగుతుంది. కళాశాలలలో ప్రతి సంవత్సరం ప్రతి విభాగం నుండి ప్రాతినిధ్యం వహించే మొత్తం 40 మంది **LICA**తో LINC నిర్వహించడం జరుగుతుంది.

# "లీడ్ ఇండియా 2020"

మీ అభివృద్ధే - దేశాభివృద్ధి

అభివృద్ధి చెందిన భారత్‌కై రెండవ జాతీయ ఉద్యమము

ఆదర్శ పాఠశాల అభివృద్ధికై లీడ్ ఇండియా నేషనల్ క్లబ్‌లు

ప్రధానోపాధ్యాయులు/ మాస్టర్ ట్రైనర్/ మెంటర్ పాఠశాల స్థాయి కార్యక్రమము పరిశీలన పత్రము

తేది:-----------------

పాఠశాల పేరు పూర్తి చిరునామా:

--------------------------------------------------- ప్రధానోపాధ్యాయులు

పేరు:----------------------------- ఫోన్:---------------------- పాఠశాల

విద్యార్థుల మొత్తం సంఖ్య:------- లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ స్థాపించిన తేది:--------------

పాఠశాల లింక్ కోడ్: ------------------

ఈ క్రింది చూపిన పాఠశాల స్థాయి యాక్టీవిటీల కృత్యములు మీ పాఠశాలలో ఈ పాఠశాలలో/ మా పాఠశాలల విద్యార్థులలో ఎంత వరకు మార్పును తీసుకువచ్చాయో ఈ క్రింద చూపిన విధంగా A,B,C,Dలో గుర్తించండి

A. 40%  B. 70%C. 80%  D. 100%

| క్రమ సంఖ్య | పాఠశాల స్థాయిలో జరిగే కార్యక్రమము/ కృత్యములు | ప్రభావము చూపిన శాతము |
|---|---|---|
| 1. | అసెంబ్లీలో లీడ్ ఇండియా గ్రీటింగ్స్/ ప్రతిజ్ఞ | |
| 2. | నేటి ఆలోచన | |
| 3. | నాద ప్రక్రియ - ధ్యానం | |
| 4. | నిజాయితీ పెట్టె (ఖోయా - పాయా) | |
| 5. | క్రమశిక్షణ | |
| 6. | గ్రూపు చర్చలు | |
| 7. | సెమినార్‌లు | |
| 8. | వారోత్సవాలు | |
| 9. | యోగా - ప్రాణాయామం | |
| 10. | సహజవనరుల సంరక్షణ | |
| 11. | పచ్చదనం - పరిశుభ్రత | |
| 12. | మంచి ఆహారపు అలవాట్లు | |
| 13. | ఆటలు - వ్యాయామం | |
| 14. | సృజనాత్మక, సాంస్కృతిక కార్యక్రమాలు | |
| 15. | స్మృతి వర్ధిని, డైరీ వ్రాయటం | |
| 16. | లక్ష్య నిర్దేశం | |
| 17. | ఇ-మెయిల్ ఐ.డి. తయారు చేసుకోవడం | |
| 18. | పర్సనల్ ప్రొఫైల్ | |
| 19. | నిరక్షరాస్యత నిర్మూలన, చెడు అలవాట్లు మాన్పించడం | |
| 20. | నిరక్షరాస్యుల, నిరుద్యోగుల నమోదు | |

**పరిశీలనా అధికారి వివరములు**

:

# I. అసెంబ్లీ నిర్వహణ:

**ఉద్దేశ్యం:**

- విద్యార్థులలో క్రమశిక్షణ, సుహృద్భావాన్ని, దేశభక్తి, ప్రేమను, పంచుకోగలిగే ఆలోచన.
- మానవతా విలువలు - సంఘటనలు చెప్పి పాటించే స్ఫూర్తి కలుగజేయడం.
- అంశంపై మాట్లాడటం వల్ల - ఉపన్యాసకళ, నాయకత్వ లక్షణాలు వృద్ధి పొందించటం.
- వార్తా పత్రికలు అంశాలు చదవటం వల్ల - వర్తమాన స్థితిగతుల అవగాహన కలిగించడం.

**నిర్వహణ:**

- పాఠశాల ఆవరణలో విద్యార్థులందరిని తరగతుల వారీగా ఎత్తుల ప్రకారం క్రమబద్ధమైన వరుసలో నిలబెట్టాలి.
- ప్రార్థన చెప్పే విద్యార్థులు లీడ్ ఇండియా అంటూ 3 సార్లు గ్రీటింగ్ చెప్పి ప్రార్థణ ప్రారంభించాలి.
- వందేమాతరం, లీడ్ ఇండియా ప్రతిజ్ఞ చేయడం.
- నేటి ఆలోచన చెప్పడం.
- మానవ విలువలపై నైపుణ్యాలపై విద్యార్థులు తమ యొక్క అనుభవాలు చెప్పడం.
- ఏదైనా ఒక అంశంపై రోజుకొక తరగతి నుండి ఒక విద్యార్థి మాట్లాడటం.
- తెలుగు ఇంగ్లీష్ దినపత్రికల నుండి ముఖ్యాంశాలు చదవటం.
- లీడ్ ఇండియా స్ఫూర్తి గీతంతో పాటు రోజు ఒక దేశభక్తి గేయం సామాజిక చైతన్య గీతాలను అందరూ కలిసి ఆలపించాలి.

**ఫలితాలు:**

- క్రమశిక్షణ పెరుగుతుంది.
- స్నేహం, ప్రేమ, దేశభక్తి పెరుగుతుంది.
- ప్రపంచం జ్ఞానం పెరుగుతుంది.
- నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి.

**విద్యార్థుల- అధ్యాపకుల విధులు, భాధ్యతలు:-**

- అసెంబ్లీ నిర్వహణలో - అధ్యాపకులు, విద్యార్థులు - ఏఏ విధులు, బాధ్యతలు నిర్వహణలో స్పష్టమైన అవగాహన వుండాలి.
- విద్యార్థులను ఎత్తుల ప్రకారం నిలబెట్టడంలో, ప్రార్థన ఆలపించేవారు. వార్తలు చదివేవారు - ఎవరు ఏ పనిని నిర్వహిస్తారో మూడు రోజులు ముందుగానే - ప్రోగ్రామ్ రిజిష్టర్ కార్యాక్రమ రిజిష్టర్‌లో వ్రాసించి, అదే క్రమంలో ఉన్నారో లేదో అసెంబ్లీకి ముందుగానే నిర్వహణ బాధ్యత గలవారు చూడాలి.

# 2. నేటి ఆలోచన

**ఉద్దేశ్యం:**

నినాదాలుగా వ్రాసే నేటి ఆలోచనవాక్యలు- తిరిగి తిరిగి చదువుకునేలా వ్రాయాలి. మహర్షుల, మహామనుషుల, రచయుతల, సంస్కర్తల, నీతి బోధకుల వాక్యాలు విద్యార్థులు జ్ఞప్తి ఉంచుకోవాలి.

**నిర్వహణ:**

పాఠశాలలో "నేటి ఆలోచన" (థాట్ ఫర్ ది డే) బోర్డు ఏర్పాటు చేయాలి. ఆ బోర్డుపై ప్రతిరోజూ ఒక స్ఫూర్తి వాక్యాన్ని రాయాలి. తరగతుల వారీగా రోజుకో తరగతి వారితో రాయించి ప్రార్థనతో అభినందించాలి.

**ఫలితాలు:**

నైతిక విలువలు విశ్వనాయకత్వ లక్షణాలు సాస్కృతిక సృజనాత్మక శాస్త్రీయ, సహజ వనరుల, పరిరక్షణ నినాదాలు మనసులో నిలిచిపోయి వాటి ప్రకారం వారి జీవితాలలో మంచి ఫలితాలు వస్తాయి.

**విద్యార్థుల- అధ్యాపకుల విధులు, భాధ్యతలు:-**

వ్రాసే ప్రతి ఆలోచన సేకరించి గ్రంథం, పేరు రచయిత, కవి పేరు సరిగా చూచి వ్రాయాలి.

# 3. నాద ప్రక్రియ

**ఉద్దేశ్యం:**

- విద్యార్థులలో ఏకాగ్రత మానసిక వికాసం ప్రశాంతత నిగ్రహ శక్తి కలిగించటం.

**నిర్వహణ:**

విద్యార్థులందరిని నిశ్శబ్దంగా ధ్యానస్థితిలో కూర్చుండబెట్టి, స్కూల్ గంట ఒకసారి మోగించాలి. ఆ శబ్దంలో ఓంకార నాదాన్ని వినమని చెప్పాలి. వారు ఆ గంట శబ్దము ఆగిపోయిన తరువాత కూడా వారికి ఆ శబ్దము త్రి ద్వనిగా వింటూ ఉంటారు. ఆవిధంగా 3 లేదా 5 సార్లు చేయించాలి.

అదే విధంగా యోగా వ్యాయామం చేయించే రోజున (వారంలో ఒకసారి) యోగా చేయించే ముందు 5ని॥ ధ్యానం చేయించాలి. విద్యార్థులందరినీ ధ్యానస్థితిలో కూర్చుండబెట్టి, శ్వాసపైన ధ్యాసను పెట్టమని చెప్పాలి. తర్వాత ధ్యానములో ఇష్టదైవాన్ని ప్రార్థించుకోమని చెప్పాలి.

**ఫలితాలు:**

- విద్యార్థులలో ఏకాగ్రత మానసిక వికాసం మనో నిగ్రహం పెరుగుతాయి.
- ప్రశాంతత జ్ఞాపక శక్తి పెరుగుతుంది

**విద్యార్థుల- అధ్యాపకుల విధులు, భాధ్యతలు:-**

ఈ ప్రక్రియ సరిగా ఉపదేశకుల పద్దతిలో నిర్వహించాలి. తప్పనిసరిగా నియమ బద్ధంగా నిర్వహించబడేటట్లు చూడాలి.

# 4. నైతిక విలువల వారోత్సవాలు

**ఉద్దేశ్యం:**

విద్యార్థులు మానవతా విలువలు పాటించి, అనుసరించినందుకు తాము ఆదనంగా ఇతరుల నుండి పొందే గౌరవం గ్రహించేలా చేయడం.

**నిర్వహణ:**

నైతిక విలువలను విద్యార్థులలో పెంపొందించడానికై ప్రతి వారం ఒక నైతిక విలువలను గురించిన వారోత్సవాలను జరిపించాలి. విద్యార్దులలో ప్రతి విలువలను గురించి ఏమిటి? ఎందుకు; ఎలా; అనే విషయాలపై అవగాహన పెంపొందించడానికి ఒక్కొక్క విలువకు ఒక వారాన్ని కేటాయించాలి. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఆ వారం, ఆ విలువలను ఆచరించాలి. మనలో కలిగిన మార్పులు, అనుభవాలను అసెంబ్లీలో చెప్పించాలి.

**ఉదాహరణలుగా కొన్ని విలువలు:-**

1. సత్యం, వారోత్సవాలు
2. క్రమశిక్షణ వారోత్సవాలు
3. నిజాయితీ వారోత్సవాలు
4. ధైర్యం వారోత్సవాలు
5. ప్రేమ వారోత్సవాలు
6. జాలి, దయ, కరున వారోత్సవాలు
7. పెద్దలను గౌరవించడం
8. సేవా వారోత్సవాలు
9. స్నేహం వారోత్సవాలు

దీనికై ప్రతి విలువలను గురించి ఆ వారం మొత్తం విద్యార్థులు ఆ విలువలను పాటించి పొందిన అనుభవాలను అసెంబ్లీలో వివరించమనాలి. ఆ వారం మొత్తం "నేటి ఆలోచన", కథ, పాటలు, సాస్కృతిక కార్యక్రమాలు మిగతా క్లబ్ కార్యక్రమాలన్నీ కూడా అదే అంశం మీద కొనసాగించాలి. చక్కగా వివరించిన విద్యార్థులను గుర్తించి ప్రొత్సహించాలి.

**ఫలితాలు:**

మానవతా విలువలు ప్రతిపాదించుటం వలన క్రమశిక్షణ, ఏకాగ్రతా, తమ బాధ్యతలను గుర్తెరుగుట పెద్దలయెడల భయం, భక్తి, భావనలు విద్యార్థులలో కలుగుతాయి.

**విద్యార్థుల- అధ్యాపకుల విధులు, భాధ్యతలు:-**

నైతిక విలువలు మానవతా విలువలు ప్రతిపాదించే ఆ వారానికి ఉన్న ఉత్సవాలు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆచరించాలి. దృశ్య శ్రవణ పద్దతులలో సాంస్కృతిక, సారస్వత కార్యక్రమాలను నిర్దేశించిన అంశాలలోని వారోత్సవాలను నిర్వహించాలి. స్థానిక పెద్దలను, అధికారులను, తల్లిదండ్రులను, సానుభూతి పరులను ఈ అవగాహణ ఉత్స వాలకు ఆహ్వానించి వారిలో ఈ చైతన్యం కలిగించాలి.

# 5. స్వచ్ఛ భారత్

## సహజ వనరుల సంరక్షణ

**ఉద్దేశ్యం:**

నీటి పొదుపు - విద్యుచ్ఛక్తి పొదుపు, వంట గ్యాసు పొదుపు - పూర్తి అవగాహన

పర్యావరణం - పచ్చదనం - పరిసరాల పరిశుభ్రత అవశ్యకత నిర్వహణ - సాంప్రదాయేతర వనరులు ఉపయోగం - అవగాహణ

**నిర్వహణ:**

* నీటి పొదుపు ఎలా చేయాలి ఎందుకు చేయాలి?
* వారాంతపు ఉపన్యాసాలు - పర్యావరణ పోటీలు నిర్వహించాలి.
* స్కీట్స్ ముకాభినయం ద్వారా చిన్న చిన్న నాటికలు, చిన్న చిన్న సంభాషనల ద్వారా ప్రదర్శనలు నిర్వహించాలి.
* బయోగ్యాస్, సౌర విద్యుత్, సౌర స్టౌ, అవగాహన, ప్రయోగాత్మకంగా చూపించి - నీటి విషయం విద్యార్థులకు తెలియజేయాలి.
* పర్యావరణ పరిరక్షణకై చేట్లను నాటించాలి.
* ఈగలు, దోమలు వల్ల అనేక రోగాలు వస్తాయి. అవి రాకుండా ఉండేందుకు పరిసరాలకు శుభ్రంగా, నీరు నిల్వ ఉండకుండా మురికి గుంతలలో నీరు నిల్ల ఉండకుండా చూడాలి.
* పనికి రాని వస్తువులను పడి వేయడానికి చెత్త డబ్బా కానీ, చెత్త బ్టులో వేసి వాటిని వంతుల వారిగా తీసి వేయాలి.
* అవసరం లేకున్నా తిరిగే ఫ్యాన్స్, వెలిగంచే బల్బులు లైట్లు ఆపివేసి విద్యుత్తు ఆదా చేయాలి.

**ఫలితాలు:**

మానవతా విలువలు ప్రతిపాదించుటం వలన క్రమశిక్షణ, ఏకాగ్రతా, తమ బాధ్యతలను గుర్తెరుగుట పెద్దలయెడల భయం, భక్తి, భావనలు విద్యార్థులలో కలుగుతాయి.

# 6. సెమినార్లు

## ఉద్దేశ్యం:

* వ్యక్తి సమస్యలు - దేశ సమస్యలుగా మారతాయని గ్రహింప చేయడం.
* బడిలో చేరని, మధ్యలో బడి మానేసిన వారిని బడిలో చేర్పించేలా చేయడం.
* గ్రామంలోని అభివృద్ధి పనులకు సంబంధించిన సహకారాన్ని పొందే వ్యక్తి చేయడం.
* స్థానిక సమస్యలు - పరిష్కార మార్గాలు అన్వేషించడం, తొలగించడం.
* పరిసరాలు - పరిశుభ్రత, గ్రామ పచ్చదనం, అధికం చేయడం.
* రక్షిత మంచినీటిని త్రాగడానికై ఏర్పాటు అన్వేషించడం.

**నిర్వహణ:**

➢ ప్రతి నెల సెమినార్లు నిర్వహించాలి.

➢ సెమినార్ అంశాలను సంబంధించిన రిఫరెన్స్ పుస్తకాలు అందుబాటులో ఉంచాలి.

➢ దాదాపు అందరూ పాల్గొని మాట్లాడేలా చూడాలి.

➢ అందరు మాట్లాడిన విషయాలను యూనిట్స్‌గా నోట్ చేయాలి.

➢ స్థానిక అధికారుల, సంఘ సేవకులు, ద్వారా ప్రశాంశాసత్తాలను విద్యార్థులకు ఇప్పించాలి.

➢ ఖోలాయిల ద్వారా కారిపోయి వృధాగా నీరు ఎంత పోతున్నదో చూపించాలి. ఎలా నీటిని వృధా కాకుండా చూడాలి.

➢ ఉపాధ్యాయుని ఆధ్వర్యంలో గ్రూపు చర్చలు నిర్వహించాలి.

➢ ఈ చర్చల సరియైన విధంగా జరిగేలా ఉపాధ్యాయులు నిర్వహించాలి.

➢ ఒక విద్యార్థి చెప్పిన తరువాత, తర్వాత విద్యార్థి అనుకూలంగా కానీ ప్రతి కూలంగా కానీ తెలియజేయవచ్చును.

➢ ఒక విద్యార్థి మాత్రం - అందరూ మాట్లాడే అంశాలన్నింటినీ నోట్ చేయాలి.

**ఫలితాలు:**

✧ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి.

✧ అందరి ముందు మాట్లాడే ధైర్యం కలుగుతుంది.

✧ అంశాలు అర్థం చేసుకుని సమస్య సరిష్కారం దిశలో కృషి చేస్తారు.

✧ గ్రామంలోని సమస్యలు, అంటువ్యాధులు, అనారోగ్య విషయం అప్రమత్తులుగా ఉంటారు.

✧ నిరక్షరాస్యత నిర్మూలనలో ఒక్కరు 10మందికి చదువు చెబుతారు.

✧ రక్షిత మంచి నీటి సరఫరాకై ప్రయత్నాలు చేస్తారు.

✧ చెట్లు, నాటి, పరిసరాల పరిశుభ్రత చూస్తారు.

**విద్యార్థుల- అధ్యాపకుల విధులు, భాధ్యతలు:-**

అధ్యాపకులు సెమినార్ అంశాన్ని సరియైన విధంగా ఎన్నుకోవాలి - నిర్వహించేతేదిని ప్రకటించాలి. సెమినార్‌లో పాల్గొనే విద్యార్థులను సెలెక్ట్ చేయాలి. సెమినార్ నిర్వహణ సరిగా జరిగేటట్లు చూడాలి. ప్రతి ఒక్క విద్యార్థి తప్పకుండా సెమినార్ పాల్గొనేటట్లు చూడాలి.

# ౭. గ్రూపు చర్చలు

**ఉద్దేశ్యం:**

◈ అవగాహన పొందిన అంశంపై చర్చల వల్ల పరిష్కారానికి గ్రూపులోని వాళ్ళ సూచనలుగైకొనడం.

◈ చర్చించాల్సిన అంశానికి సంబంధించిన రిఫరెన్స్ పుస్తకాలు, చూడడం వల్ల సమస్యలోతుగా ఆధ్యాయనం చేయడం.

◈ అనుకూలంగా కానీ ప్రతి కూలంగానూ చెప్పాలి. ఎంత వరకు సమంజసమైనది అనే అవగాహణ

◈ అందరూ చర్చించడం వల్ల సభావేదిక నుండి మాట్లాడేటప్పుడు కలిగే భయం పోతుంది.

◈ వ్యక్తి సమస్యలు దేశ సమస్యలుగా ఎలా మారుతాయో అర్థం చేయడం పరిష్కార మార్గాలు కనిపెట్టడం.

**నిర్వహణ:**

✳ వారానికి ఒక మారు 7,8,9,10 తరగతులందరిలోంచి ఇద్దరు లేక ముగ్గురుని ఒక గ్రూపుగా మారి, ఇవ్వబడిన అంశంపై గ్రూపులుగా మారి ఒక ఫెసిలిటేటర్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించాలి.

✳ గ్రూపు చర్చలో ప్రస్తావించిన అంశాలు ఒకరు నోట్ చేయాలి.

✳ తరచూ మాట్లాడే అంశాలను ఒకేసారి వ్రాయాలి.

✳ అన్ని వివరించి వ్రాయాలి.

✳ గ్రూపు చర్చల్లో పాల్గొనే వారి గ్రామంలోని సమస్యలను రాబట్టాలి.

✳ పరిష్కారాలకు నిర్ణయాలు వ్రాసుకుని పని చేయాలి.

**ఫలితాలు:**

✦ గ్రామ సమస్యలకు వెరెవరో కారణం కాదు, దీనికి నేనే కారణం అని తెలుసుకుంటాడు. కాబట్టి తల విద్యుక్త ధర్మంగా భావించి పరిష్కార సూచనలనుసరించి ముందుకు పోతాడు.

✦ పర్యావరణ పరిరక్షనకై - కొత్తగా మొక్కలు నాటుతాడు.

✦ నీటి వృధాను అరికడతాడు.

**విద్యార్థుల- అధ్యాపకుల విధులు, భాధ్యతలు:-**

➢ గ్రూపుల పేర్లు, నిర్వహణా విధానములు గ్రూపు లీడర్లు స్పష్టంగా చెప్పాలి.

➢ గ్రూపుల చర్చలను క్రీడీకరించి వ్రాయాలి.

➢ వ్యక్తి సమస్యలే దేశ సమస్యలుగా అవగాహన కలిగించాలి.

➢ నిర్వహించు గ్రూపు పేరు..............................................

# 8. యోగా - ప్రాణాయామం ధ్యానం

**ఉద్దేశ్యం:**

◈ ప్రాణాయామం, వలన ప్రాణ శక్తి పెరుగుతుంది.

◈ ఊపిరి సాధన ద్వారా ఆయుష్షు పెరుగుతుంది.

◈ యోగావలన, ఆసనాల వలన రోగాలు నయమౌతాయి.

◈ ధ్యానం వలన జ్ఞాపకశక్తి పెరుగుతుంది.

**నిర్వహణ:**

✳ ఉదయం శేష క్రియలు పూర్తి చేసుకుని ఉ॥ 6 గం॥ నుండి ప్రాణాయామం, యోగా, ధ్యానం చేయాలి.

✳ కడుపులోనికి ఏమి తీసుకోకుండా ఖాళీ కడుపుతో చేయాలి.

✳ ప్రాణాయామానికి నిర్దేశిక అభ్యసన 10 ని॥ ఉండాలి.

✳ యోగాసనాలు చేసేప్పుడు చేతులు, కాళ్ళు, ఎటువైపు తిప్పిన కాళ్ళూ చేతులు తగులకుండా ఉండాలి.

✳ కఠినమైనవి కాకుండా ప్రత్యేకంగా సులభంగా అర్థమై చేయగలిగే ఆసనాలు వేయాలి.

**ఫలితాలు:**

✧ అనారోగ్యం పోయి ఆరోగ్యవంతులౌతారు.

✧ కఠిన అసాధ్య రోగాలు సహితం నయమౌతాయి.

✧ ఏకాగ్రత పెరుగుతుంది.

✧ మానసిక ప్రశాంతత ఏర్పడుతుంది.

**విద్యార్థుల- అధ్యాపకుల విధులు, భాధ్యతలు:-**

➢ విద్యార్థులు, అధ్యాపకులు సమయాన్ని పాటించాలి.

➢ యోగా మాస్టర్ యోగా - ప్రాణాయమం నేర్పించాలి. స్పష్టంగా చెప్పి మొదలు చేసి తర్వాత చేయించాలి.

**నిర్వహించాల్సిన బృందం:**

➢ ఆటలు వ్యాయామ బృందం వారు నిర్వహిస్తారు.

# 9. ఆటలు

**ఉద్దేశ్యం:**

- ➢ శారీరక అభివృద్ధి పొందుటకు -
- ➢ మానసిక అభివృద్ధికి పొందుటకు
- ➢ సాంఘీక అభివృద్ధి జరుగుటకు
- ➢ నాయకత్వ లక్షణాలు పెరగడానికి
- ➢ ఆరోగ్యం మెరుగు కావడానికి

**నిర్వహణ:**

- ✳ ప్రతి రోజు చివరి పీరియడ్‌లో ఆరోగ్యకరమైన ఆటలు ఆడించాలి.
- ✳ ఆడించే ప్రతి ఆట నియమ నిబంధనలు ఆడే ప్రతి ఒక్కరికీ తెలిసివుండాలి.
- ✳ ఆటకు తగిన స్థలం లేనప్పుడు ఆగించగలిగే వారే ఖాళీ స్థలానికి తీసుకుని వెళ్ళి ఆడించాలి.
- ✳ సరైన ఆట సామాగ్రితో ఆడాలి.
- ✳ సరైన కొలతలు గల ఆట స్థలం ఉండాలి.
- ✳ సరైన సమయ పాలన చేయాలి.

**ఫలితాలు:**

- ◈ శారీరక అభివృద్ధి చెందుతారు.
- ◈ మానసిక అభివృద్ధి చెందుతారు.
- ◈ సాంఘీక అభివృద్ధి పెరుగుతాయి.
- ◈ నాయకత్వ లక్షనాలు పెరుగుతాయి.
- ◈ ఆరోగ్యం మెరుగవుతుంది.

**విద్యార్థుల- అధ్యాపకుల విధులు, భాధ్యతలు:-**

- ➢ ఆట ఆడే స్థలం సరిగ్గా ఉండేలా చూడాలి.
- ➢ అధ్యాపకులు/విద్యార్థులు ఆడే బృందాలను సరిగ్గా ఏర్పాటు చేయాలి.
- ➢ టీం నాయకునితో సహా అందరికీ ఆ ఆట నియమ నిబందనలు అన్నీ తెలిసుండాలి.
- ➢ అధ్యాపకుడు సరైన క్రీడాపరికరాలు ఇవ్వాలి.
- ➢ విద్యార్థులు/అధ్యాపకుడు ఆట సమయాన్ని ఖచ్చితంగా పాటించాలి.
- ➢ ఆరోగ్యకరమైన క్రీడా పోటీతత్వం విద్యార్థులలో కలిగేలా చూడాలి.

# 10. సాంస్కృతిక సృజనాత్మకత కార్యక్రమములు

**ఉద్దేశ్యం:**

✳ మన సంస్కృతిని విద్యార్థులకు అవగాహన చేయడం.

✳ మన సంస్కృతి ఔన్నత్యం అర్థం అయ్యేలా చేయడం.

✳ చిన్న, చిన్న ప్రదర్శల ద్వారా మానవతా విలువలు పాటించడం వల్ల లాభాలు తెలియ పర్చడం.

✳ నీరు ఉపయోగమనుకునే పదార్థాల నుండి ఉపయోగపడే వస్తువులను తయారు చేయడం.

✳ క్రొత్త ఆలోచనలతో ప్రస్తుత స్థితి నుండి మెరుగైన స్థితికి తెచ్చే వస్తువులను తయారు చేయడం.

**నిర్వహణ:**

➢ అధ్యాపకులు మార్గదర్శకం చేయాలి.

➢ మంచి నైపుణ్యాలు, కలిగిన విద్యార్థులను ఎన్నుకోవాలి.

➢ చిన్న నాటికలు, ముకాభినయాలు, వ్యక్తిత్వ పోటీలు, వ్యాసరచనల పోటీలు, బృంధగానాలు, తోలబొమ్మలాటలు.

**ఫలితాలు:**

◈ శారీరక అభివృద్ధి చెందుతారు.

◈ మానసిక అభివృద్ధి చెందుతారు.

◈ సాంఘీక అభివృద్ధి పెరుగుతాయి.

◈ నాయకత్వ లక్షనాలు పెరుగుతాయి.

◈ ఆరోగ్యం మెరుగవుతుంది.

**విద్యార్థుల- అధ్యాపకుల విధులు, భాధ్యతలు:-**

➢ ఆట ఆడే స్థలం సరిగ్గా ఉండేలా చూడాలి.

➢ అధ్యాపకులు/విద్యార్థులు ఆడే బృందాలను సరిగ్గా ఏర్పాటు చేయాలి.

➢ టీం నాయకునితో సహా అందరికీ ఆ ఆట నియమ నిబందనలు అన్నీ తెలిసుండాలి.

➢ అధ్యాపకుడు సరైన క్రీడాపరికరాలు ఇవ్వాలి.

➢ విద్యార్థులు/అధ్యాపకుడు ఆట సమయాన్ని ఖచ్చితంగా పాటించాలి.

➢ ఆరోగ్యకరమైన క్రీడా పోటీతత్వం విద్యార్థులలో కలిగేలా చూడాలి.

**ఉదాహరణకు:** బొమ్మలకు రంగులు వేయడం, బొమ్మలు గీయడం, కవితలు, పాటలు రాయడం, సంగీత వాయిద్యాలు ఉపయోగించడం, నాట్యం చేయడం, మిమిక్రీ చేయడం, నాటకాలు వేయడం, మట్టి, కాగితం - అట్టముక్కలతో బొమ్మలు తయారు, వృధా వస్తువుల నుండి గ్రీటింగ్ కార్డ్లుతయారు చేయడం, పాత కుండలు, డబ్బాలపై బొమ్మలు వేయడం, ప్రతిభ ఉన్న విద్యార్థుల చేత శిల్పాలను తయారు చేయించాలి. పై కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ఆనందం, ఆహ్లాదం పొందడంతో పాటు ఆత్మ విశ్వాసాన్ని కూడా పొందుతారు. తయారు చేసిన వస్తువులను ప్రత్యేకదినాల రోజు ప్రదర్శించి ప్రొత్సహించాలి.

# 11. కెరీర్ కౌన్సిలింగ్

**ఉద్దేశ్యం:**

భవిష్యత్తుకు అభివృద్ధి బాటలు వేయడం

**నిర్వహణ:**

ఉపాధ్యాయులు తమ తరగతిలోని విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను మార్గ నిర్దేశకం చేస్తూ ఆ లక్ష్యాన్ని సాధించడానికి సరైన సమాచారాన్ని అందిస్తూ ఉన్నత విద్య, సంబంధిత స్కాలర్‌షిప్, ఎక్కడ, ఎలా పొందాలి అనే పూర్తి వివరాలను అందించి కలిపి ఒక రోజు రెరీర్ కౌన్సిలింగ్ డే నిర్వహించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి.

**ఫలితం:**

అవకాశాలను వినియోగించుకుంటారు. నైపుణ్యాలు పెంచుకుంటారు.

**విద్యార్థుల- అధ్యాపకుల విధులు, భాధ్యత:-**

ఎంచుకున్న లక్ష్యాన్ని సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకోవాలి.

**నిర్వహణ:**

విద్యావిషయక బృందం

# 12. సాంస్కృతిక కార్యక్రమాలు

**ఉద్దేశ్యం:**

విద్యార్థులలో ఉన్న కళను, ప్రతిభను వెలికి తీయడం.

**నిర్వహణ:**

**ఫలితం:**

పై కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో ఆనందం, ఆహ్లాదంతో పాటు సృజనాత్మకత ఆత్మ విశ్వాసం, నమ్మకం మొదలగునవి కలుగుతాయి.

**విద్యార్థుల- అధ్యాపకుల విధులు, భాధ్యత:-**

అవకాశం వచ్చినప్పుడల్లా విద్యార్థులు తమలోని కళను, ప్రతిభను ప్రదర్శించుకోవాలి, ప్రతిరోజు వాటిని సృజనాత్మకతంతో అభివృద్ధి చేసుకోవాలి.

**నిర్వహణ:**

సాంస్కృతిక బృందం

# 13. స్మృతి వర్ధిని - డైరీ వ్రాయడం

**ఉద్దేశ్యం:**

జ్ఞాపక శక్తి మరియు వ్యక్తి అభివృద్ధి కోసం.......

**నిర్వహణ:**

ప్రతి రోజు పడుకునే ముందు ధ్యానస్థితిలో కూర్చుని నిద్రలేచినదగ్గటి నుండి పడుకునే వరకు మనం చేసిన ప్రతి పనిని జ్ఞప్తికి తెచ్చుకోవాలి. అదే విధంగా ఆ రోజు మనం చేసిన మంచి, చెడు పనులను గుర్తించి డైరీ వ్రాసుకోవాలి.

**ఫలితం:**

జ్ఞాపకశక్తి అభివృద్ధి చెందుతుంది. దిన చర్యలలో మంచి పరివర్తన కలుగుతుంది. డైరీ రాయడం ద్వారా తప్పులను సరిదిద్దుకోగలుగుతాము. వ్యక్తి అభివృద్ధి జరుగుతుంది.

**విద్యార్థుల భాధ్యత:-**

ప్రతి రోజు పడుకునే ముందు స్మృతి వర్ధిని చేయడం, దిన చర్యలలో మార్పుని గమనించి డైరీ వ్రాసుకోవడం.

**నిర్వహణ:**

విద్యా విషయక బృందం

**విద్యార్థులకు డా॥ ఎ.పి.జె. అబ్దుల్ కలాం గారి పది సూత్రముల ప్రతిజ్ఞ :**

| **ప్రతిజ్ఞ** | **వ్యక్తిత్వాభివృద్ధి** | **దేశాభివృద్ధి** |
|---|---|---|
| 1. నేను నా చదువును లేదా పనిని నిబద్ధతో నిర్వహిస్తాను. అందులో నైపుణ్యం సాధిస్తాను. | అంకిత భావం, పరిపూర్ణత | పరిపూర్ణ దేశం |
| 2. కనీసం పదిమంది నిరక్షరాస్యులకు నేటినుంచే తప్పకుండా చదువు చెబుతాను. | నాయకత్వం, భావ–ప్రకటనా శక్తి, సమాజిక బాధ్యత | సంపూర్ణ అక్షరాస్యతా దేశం |
| 3. కనీసం పది మొక్కలు నాటుతాను. అవి చకర్కగా పెరిగి పెద్దయ్యేలా శ్రద్ధ తీసుకుంటాను. | శ్రద్ధ, క్రమశిక్షణ, పరిశుద్ధ వాతావరణ స్పృహ | కాలుష్యరహిత పరిశుద్ధ దేశం |
| 4. గ్రామాలకు, పట్టణాలకు వెళ్తూ కనీసం ఐదుగురిని తాగుడు, జూదం నుండి విముక్తుల్ని చేస్తాను. | చెడు అలవాట్లకు దూరం | ఆరోగ్యవంతమైన దేశం |
| 5. కష్టాల్లో ఉన్న నా తోటివారి బాధలను తొలగించడానికి నేను నిరంతరం కృషి చేస్తాను. | సానుభూతి, సేవా తత్పరత కలిగిన నాయకత్వం | సుఖ శాంతులు నిండిన దేశం |
| 6. కుల, మత, భాషాపరమైన ఎలాంటి విభేదాలకు నేను ఎంత మాత్రం తావు ఇవ్వను. | సమత్వము, సమైక్యతా భావము | నేను మొదటి భారతీయుడిని |
| 7. లంచం ఇవ్వను తీసుకోను అవినీతి లేని సమాజం ఏర్పడేలా కృషి చేస్తాను. | నీతి, నిజాయితీగా | నీతి, నిజాయితీ గల దేశము |
| 8. విజ్ఞానవంతుడైన పౌరునిగా ఎదిగేందుకు నేను కృషి చేస్తాను. నా కుటుంబాన్ని సరైన మార్గంలో నడిపిస్తాను. | ఉత్తమ పౌరసత్వము, ధర్మ నిబ్ధత | ధర్మ బద్ధమైన దేశం |
| 9. శారీరక, మానసిక వికలాంగులకు నేను మిత్రుడిగా వ్యవహరిస్తాను. వారూ మామూలు వారిగా మారేందుకు సహకరిస్తాను. | స్నేహము, దయ, సానుభూతి | సర్వమానవ సమానత్వంతో నిండిన దేశం |
| 10. నాదేశ పౌరుల విజయాలను నేను సగర్వంగా అభినందిస్తాను. పండుగ చేసుకుంటాను. | దేశభక్తి | గర్వించదగ్గ దేశం |

**వ్యక్తి అభివృద్ధే దేశ అభివృద్ధి**

**ఆదర్శ ఉపాధ్యాయులకు డా॥ ఎ.పి.జె. అబ్దుల్ కలాం గారి పది సూత్రముల ప్రతిజ్ఞ:**

| ప్రతిజ్ఞ | వ్యక్తిత్వాభివృద్ధి | దేశాభివృద్ధి |
|---|---|---|
| 1. అన్నిటి కంటె ముందుగా బోధనను ప్రేమిస్తాను. బోధనే నా ఆత్మ. | బోధనలో నైపుణ్యాన్ని సాధిస్తాను. | భరతజాతి ఔన్నత్యం సాధిస్తుంది. |
| 2. ఈ భూమ్మీద పిల్లలను కేవలం నామమాత్ర విద్యార్థులుగా కాకుండా అత్యంత శక్తివంతులుగా తీర్చిదిద్దుటకే అంకితమౌతాను. | బాధ్యత, అంకితభావం | శక్తివంతమైన దేశం |
| 3. మామూలు విద్యార్థిని గొప్ప నైపుణ్యం, సామర్థ్యం పొందే విధంగా తీర్చిదిద్దుటే నా ధ్యేయం. | సామర్థ్యం, ఆత్మ విశ్వాసం, మంచి పనితనం | సమర్థులతో నిండిన దేశం |
| 4. నా జీవితమే విద్యార్థులకు ఆదర్శప్రాయంగా ఉండేలా నా జీవితాన్ని మార్చుకుంటాను. | ఆదర్శవంతులుగా తయారు కావడం. | ఆదర్శవంతమైన దేశం |
| 5. నా విద్యార్థులను ఎల్లప్పుడూ ప్రశ్నలు అడిగేటట్లు ప్రోత్సహిస్తూ, వారిలో కొత్తవిషయాలు తెలుసుకొనే జిజ్ఞాసను పెంచి, సృజనాత్మకతతో కూడిన పౌరులుగా తయారు చేస్తాను. | విచారణ చేసి తెలుసుకునే చైతన్యం, హృదయ – నిర్మలత్వం పెంపొందును. | జ్ఞానవంతమైన దేశం |
| 6. మతం, కులం, భాషా భేదములకు తావివ్వకుండా విద్యార్థులందరినీ సమానంగా ఆదరిస్తాను. | ఆధ్యాత్మికమైన ఏకత్వం | జాతి సమగ్రత |
| 7. నేను క్రమంగా నా బోధనా పటిమను పెంచుకుంటూ సమర్థవంతంగా మంచి విద్యను నా విద్యార్థులకు అందిస్తాను. | ఉత్తమ విద్యాబోధన | ఉత్తమ జాతి |
| 8. ఉపాధ్యాయునిగా ఉంటూనే దేశ అభివృద్ధికి నా వంతు కృషి చేయాలని భావిస్తున్నాను. | దేశభక్తి చైతన్యం | దేశభక్తుల జాతి |
| 9. ఉన్నత భావాలతో నా హృదయాన్ని నింపుకుంటూ, విద్యార్థులలో నింపుతూ వాటి అమలుకు కృషి చేస్తాను. | ఉన్నత భావాలు, విలువలు, జాతి ఔన్నత్యం విలువలు, సత్ప్రవర్తన | |
| 10. నా విద్యార్థుల విజయాలను విజయోత్సవాలుగా జరుపుతాను. | ఆచరణ, విజయం | విజయవంతమైన దేశం/జాతి |
| | **ఉపాధ్యాయులే దేశ నిర్మాతలు** | |

✦✦✦లీడ్ ఇండియా 2020 క్లబ్ పాఠశాల స్థాయి కార్యాచరణ ప్రణాళిక ✦✦✦

| కృత్యము | | వివరణ | బృందం | రోజు/వారం/నెల |
|---|---|---|---|---|
| 1. | అసెంబ్లీలో లీడ్ ఇండియా గ్రీటింగ్స్/ప్రతిజ్ఞ | మొట్టమొదట లీడ్ ఇండియా అంటూ 3 సార్లు గ్రీటింగ్స్ చెప్పాలి. ప్రార్థన ముగించగానే లీడ్ ఇండియా స్ఫూర్తి గేయం పాడాలి. ప్రతిజ్ఞ చేయాలి | క్రమశిక్షణా బృందం | ప్రతి రోజూ |
| 2. | నేటి ఆలోచన | 'నేటి ఆలోచన' బోర్డుపై వ్యక్తి అభివృద్ధికి, దేశాభివృద్ధికి సంబంధించిన వాక్యాలను ప్రతిరోజూ వ్రాయాలి | విద్యా విషయక బృందం | ప్రతి రోజూ |
| 3. | నాద ప్రక్రియ – ధ్యానం | విద్యార్థులు తరగతి గదులలో మొదటి ఫీరియడ్‌కు ముందు కళ్ళు మూసుకుని ధ్యాన స్థితిలో కూర్చోవాలి. ఆగుతూ 3 సార్లు మ్రోగేబడి గంటను ఏకాగ్రతతో వినాలి. గంటలో దాగిన అ–ఉ–మ శబ్దాలను విశ్లేషించుకోవాలి. నిర్మలత్వం అనుభవించాలి. | క్రమశిక్షణా బృందం | ప్రతి రోజూ |
| 4. | నిజాయితీ పెట్టె (ఖోయా – పాయా) | పాఠశాల ఆవరణలో దొరికిన వస్తువులను ఒక చిటిపై వారి పేరు వ్రాసి నిజాయితీ పెట్టెలో వేయాలి | క్రమశిక్షణా బృందం | ప్రతి రోజూ |
| 5. | క్రమశిక్షణ | తరగతి గది బయట చెప్పులను వరుస క్రమంలో విడవాలి. విరామం, భోజనం మొదలైన అన్ని సందర్భాలలో 'క్యూ' పద్ధతిని పాటించాలి. ప్రతి పనిలో క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలి | క్రమశిక్షణా బృందం | ప్రతి రోజూ |
| 6. | గ్రూపు చర్చలు | 'వ్యక్తి–దేశ సమస్యలు/అభివృద్ధి" అంశములపై తరగతుల వారీగా గ్రూపు చర్చలు నిర్వహించాలి. | విద్యా విషయక బృందం | నెలకు ఒకసారి |
| 7. | సెమినార్‌లు | ప్రతి నెల ఒకసారి "కార్యక్రమముల అమలు –లీడ్ ఇండియా ప్రభావం" అంశంపై సెమినార్ నిర్వహించి, చర్చించి లోపాలు సరిచేయు నిర్ణయాలు వ్రాసుకుని అమలు చేయాలి | విద్యా విషయక బృందం | నెలకు ఒకసారి |

✦✦✦లీడ్ ఇండియా 2020 క్లబ్ పాఠశాల స్థాయి కార్యాచరణ ప్రణాళిక ✦✦✦

| క్ర.సం. | కృత్యము | వివరణ | సమయం | రోజు/వారం/నెల |
|---|---|---|---|---|
| 8. | వారోత్సవాలు | ఒక వారం మొత్తం సత్యం ఆచరించడం వలన కలిగే ప్రయోజనాలను చర్చించి, మార్పులను అసెంబ్లీలో తెలియజేస్తూ వారం ఆఖరున సమీక్ష చేసుకుని వారిని ప్రోత్సహించాలి. ఒక్కొక్కవారోత్సవం, ఒక్కొక్క విలువపై (సత్యం, ధైర్యం, క్రమశిక్షణ) నిర్వహించాలి. మంచి ప్రభావాలను లీడ్ ఇండియాకు పంపండి. "సత్యం వలన ధైర్యం, ఆత్మ విశ్వాసం కలుగుతుంది." అనే బ్యానర్స్ వ్రాయండి. నినాదాలు చేయించండి. | సాంస్కృతిక బృందం | వారం |
| 9. | యోగా / ప్రాణాయామం | వారంలో ఒక రోజు (శనివారం) పాఠశాలలో నిర్వహించాలి. నేర్చుకున్న వాటిని ఇంట్లో రోజూ సాధన చేయాలి. | ఆటలు వ్యాయామ బృందం | వారం |
| 10. | సహజ వనరుల సంరక్షణ | విద్యుత్తు నీరు, పొదుపు చేయాలి. | ఆరోగ్య పరిశుభ్రత బృందం | ప్రతి రోజు |
| 11. | స్వచ్ఛ భారత్ | పాఠశాల/ ఇల్లు ఆవరణం శుభ్రంగా ఉంచుకోవాలి. మొక్కలకు నీరు పోసి పోషించాలి. అవరణంలో ఉన్న చెత్తను చెత్తబుట్టలో వేయాలి. | ఆరోగ్య పరిశుభ్రత బృందం | ప్రతి రోజు |
| 12. | మంచి ఆహారపు అలవాట్లు | ప్రార్థనచేసి భోజనం చేయాలి. పదర్థాలను వృధా చేయకుండా తినాలి పౌష్టికాహారం భుజించాలి. చెత్త కుండినీ ఉపయోగించాలి. | ఆరోగ్య పరిశుభ్రత | ప్రతి రోజు |
| 13. | ఆటలు– వ్యాయామం | ప్రతి రోజూ సాయంత్రం కబడ్డీ, క్రికెట్, చెస్ మొదలైన ఆటలు నిర్వహించాలి. వ్యాయామం చేయించాలి. జనుప కండరాలు – ఉక్కు నరాలను నిర్మించే లక్ష్యం పెంపొందించుకోవాలి. | వ్యాయామ బృందం | ప్రతి రోజు |
| 14. | సృజనాత్మక, సాంస్కృతిక కార్యక్రమాలు | వ్యాస రచన, పాటలు, ఉపన్యాసం, చిత్రలేఖనం, కంప్యూటర్, డిజైన్ సైన్స్ ప్రయోగాలు వృధా పదార్థముల నుండి సంపద మొదలగు పోటీలను నిర్వహించాలి. | సాంస్కృతిక బృందం | వారం |

✦✦✦లీడ్ ఇండియా 2020 క్లబ్ పాఠశాల స్థాయి కార్యాచరణ ప్రణాళిక ✦✦✦

| క్ర.సం. | కృత్యము | వివరణ | బృందం | రోజు/వారం/నెల |
|---|---|---|---|---|
| 15. | స్మృతి వర్ధిని, డైరీ వ్రాయటం | ప్రతి రోజు చేసిన పనులను స్మృతి వర్ధిని ద్వారా నెమరు వేసుకుని ఈ రోజు చేసినదెంత? రేపు చేయాల్సినదెంత? అని పరిశీలన చేసుకుని డైరీ వ్రాసుకోవాలి. | విద్యావిషయక బృందం | ప్రతి రోజు |
| 16. | లక్ష్యనిర్దేశం | ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని అద్దంపై, నోట్‌బుక్‌లో, ఛార్టుపైన వ్రాసి ప్రతి రోజు చూసే స్థలంలో అంటించుకోవాలి లక్ష్యాన్ని సాధించేవరకు తమతో తాము పోటీపడాలి. | విద్యావిషయక బృందం | |
| 17. | ఇ-మెయిల్ ఐ.డి. తయారు చేసుకోవడం | ప్రతి విద్యార్థి తరగతిని బట్టి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని నేర్చుకోవాలి. ఈ ఇంటర్‌నెట్ యుగంలో మన అభివృద్ధికి ఖచ్చితంగా కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం. కాబట్టి ప్రతి ఒక్కరు స్వంత ఇ-మెయిల్ ఐ.డి. ఏర్పాటు చేసుకోవాలి.<br>Ex: leadindia@gmail.com<br>మీ సందేహాలకు సమాధానాలకు<br>acharya@leadindia2020.org | విద్యావిషయక బృందం | |
| 18. | పర్సనల్ ప్రొఫైల్ | విద్యార్థులు ఎదుగుతున్న కొద్ది వారు సాధించిన విజయాలను, అవార్డులను ఫోటోలతో (వీలయితే) సహా ఎప్పటికప్పుడు వ్యక్తిగా ప్రొఫైల్ తయారు చేసుకోవాలి. | విద్యావిషయక బృందం | |
| 19. | నిరక్షరాస్యత నిర్మూలన, చెడు, అలవాట్లు | విద్యార్థులు వేసవి సెలవు దినములలో తమ గ్రామములోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయాలి. బాల కార్మికులను బడి మానిన వారిని వీలైనం<br>చెడు అలవాట్లు మాన్పించాలి.లీడ్ ఇండియా క్లబ్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనెలా చేయడం. | సామాజికాభివృద్ధి బృందం | సెలవు దినములలో |

✦✦✦లీడ్ ఇండియా 2020 క్లబ్ పాఠశాల స్థాయి కార్యాచరణ ప్రణాళిక ✦✦✦

| బృందం పేరు | చేపట్టివలసిన కృత్యం సంఖ్య | బృందం బాధ్యతలు | నిర్వహించాల్సిన ప్రత్యేక దినోత్సవములు |
|---|---|---|---|
| 1. క్రమశిక్షణ బృందం | 1, 3 ,4 ,5 | పాఠశాలలో నిర్వహించబడే ప్రతి కార్యక్రమములో విద్యార్థులందరు క్రమశిక్షణతో ఉండేటట్లు చూడడం | పాఠశాల/గ్రామ స్థాయిలో నిర్వహించే అన్ని ప్రముఖ దినోత్సవాలలో బాధ్యత వహించడం |
| 2. ఆరోగ్య పరిశుభ్రతా బృందం దినోత్సవం | 11,12 | విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించేలా చేస్తూ పాఠశాల పరిశుభ్రతను కాపాడేలా చూడడం | మార్చి-23 - ప్రపంచ పర్యావరణ దినోత్సవం<br>డిసెంబర్ -1 ఎయిడ్స్<br><br>మే 31 - ధూమపాన వ్యతిరేక దినోత్సవం |
| 3. విద్యా విషయక బృందం | 2,6,7,15,17 | పాఠశాలలోని అందరు విద్యార్థులు రోజూ హాజరయ్యేటట్లు చేసి, ప్రతి విద్యార్థి చక్కగా చదివేలా నెల నెల అభివృద్ధికై శ్రద్ధ వహించడం | సెప్టెంబర్ 5 ఉపాధ్యాయుల దినోత్సవం.<br><br>ఫిబ్రవరి 28 - జాతీయ వైజ్ఞానిక దినోత్సవం |
| 4. ఆటలు/ వ్యాయామ బృందం | 9,13 | క్రీడల పీరియడ్‌లో విద్యార్థులచే ఆటలు ఆడించడం, వ్యాయామం చేయించడంపై శ్రద్ధ వహించడం | ఆగస్టు 29 -జాతీయ క్రీడా దినోత్సవం<br>(హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి) |
| 5. సాంస్కృతిక బృందం | 8,14 | విద్యార్థులలో దాగి వున్న సృజన్మాక కళను ఎప్పటికప్పుడు వెలికి తీస్తూ లీడ్ ఇండియా దినోత్సవం నాడు విద్యార్థులు, విద్యాలయం, గ్రామం ఎంత అభివృద్ధి చెందినవి అని బేరీజు వేయడం, ర్యాలీలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేలా బాధ్యత వహించడం | జనవరి 12- స్వామి వివేకానంద జయంతి.<br>జనవరి 26- భారత గణతంత్ర్య దినోత్సవం.<br>ఆగస్టు 15- భారత స్వాతంత్ర్య దినోత్సవం.<br>అక్టోబర్ 2 - గాంధీ జయంతి<br>అక్టోబర్ 15- లీడ్ ఇండియా దినోత్సవం/<br>డా॥ కలాం జన్మ దినోత్సవం<br>నవంబర్ 14- బాలల దినోత్సవం |

✢✢✢లీడ్ ఇండియా 2020 క్లబ్ పాఠశాల స్థాయి కార్యాచరణ ప్రణాళిక ✢✢✢

| బృందం పేరు | చేపట్టివలసిన కృత్యం సంఖ్య | బృందం బాధ్యతలు | నిర్వహించాల్సిన ప్రత్యేక దినోత్సవములు |
|---|---|---|---|
| 6. సామాజికాభివృద్ధి అక్షరాస్యత బృందం | 19 | గ్రామంలో నిర్వహించే వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో విద్యార్లు ఉత్సాహంగా పాల్గొనెలా చేస్తూ. తమ చుట్టూ జరిగే అవినీతిని పరిశీలించి ప్రతి స్పందించి తగు విధమైనటువంటి పరిష్కారాలను చేయాలి. సామాజిక అంశాలపై స్పందించి చర్చించి తీర్మాణించి తగిన చర్యలు తీసుకోవాలి. ప్రజల్లో మూఢనమ్మకాలను తొలగించడానికి అవగాహన కల్పించాలి | మార్చి-8 అంతర్జాతీయ దినోత్సవం. ఏప్రిల్ 30- బాల కార్మికుల దినోత్సవం. డిసెంబర్ 7- ప్రపంచ అవినీతి దినోత్సవం. |

1. వీక్లీ , మంత్లీ, కోర్టర్లీ రిపోర్ట్సు
2. లీడ్ ఇండియా స్పెషల్ క్రిడిట్స్
3. ఫార్మెట్స్ అండ్ రిపోర్ట్సు సర్టిఫికేషన్స్
4. **CMLDP**

**అభివృద్ధి భారత్‌కై డా॥ ఎ.పి.జె. అబ్దుల్ కలాం గారి ప్రతిజ్ఞను జోడించిన ప్రతిజ్ఞ**

భారతదేశం నా మాతృ భూమి, భారతీయులందరూ నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమించుచున్నాను. సుసంపన్నమైన, బహు విధమైన

నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.

దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందరిని గౌరవిస్తాను.

ప్రతివారితోను మర్యాదగా నడుచుకుంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

నేను సత్యంగా, ధర్మబద్ధుడనై, నీతి, నిజాయితీలతో

ఆధ్యాత్మిక జ్ఞానముతో జీవిస్తాను.

నేను అభివృద్ధి చెందుతూ, నా కుటుంబమును, నా పాఠశాలను, నా గ్రామాన్ని,

నా దేశాన్ని 2020 నాటికి అగ్రగామి దేశంగా చేస్తాను.

లీడ్ ఇండియా 3

గమనిక : పాఠశాల అసెంబ్లీలో ప్రతిరోజూ ఈ ప్రతిజ్ఞ చేయించగలరు

**లీడ్ ఇండియా/ శిక్షణ అనంతరం నా నిర్ణయాలు**

**<u>నా అభివృద్ధి కోసం :</u>**

1. “ఇనుప ఖండారాలు, ఉక్కునరాలు కలిగిన శరీరాన్ని తయారు చేసుకోవడానికి ప్రతిరోజు వ్యాయామం చేస్తాను. ఆరోగ్య నియమాలను పాటించి శరీరకంగా అభివృద్ధి చెందుతాను.
2. ప్రతిరోజు యోగా, ప్రాణాయామం చేస్తాను సరైన పౌష్టికాహారన్ని తీసుకుంటాను.
3. ప్రతిరోజు నిద్రించే ముందు స్వీయ పరిశీలన చేసుకొని డైరీ వ్రాసుకుంటాను.
4. ఎల్లప్పుడు పాజిటివ్‌గానే ఆలోచిస్తాను. నా లక్ష్యాన్ని సాధిస్తాను.

**<u>నా కుటుంబ అభివృద్ధికోసం :</u>**

నా తల్లిదండ్రులకు పాద నమస్కారం చేసి గొప్ప లక్ష్యాన్ని పెట్టుకొని సాధించి వారి కలలను నిజం చేస్తాను. నిరక్షరాస్యులైన నా తల్లిదండ్రులను, బంధువులను అక్షరాస్యులుగా చేస్తాను.

**<u>నా పాఠశాల అభివృద్ధికోసం :</u>**

పాఠశాలలో లీడ్ ఇండియా క్లబ్‌ను ఏర్పాటు చేస్తాను. పాఠశాలలో నిర్వహించే వివిధ క్రీడలలో, కార్యక్రమాలలో నాయకత్వం వహించి పాఠశాలకు రాష్ట్రస్థాయిలోనే గొప్పపేరు తీసుకువస్తాను.

**<u>నా గ్రామాభివృద్ధికోసం :</u>**

+ మధ్యలో బడి మానిన పిల్లలను గుర్తించి బడికి వెళ్ళేలా ప్రోత్సహిస్తాను.
+ నిరక్ష్యరాస్యులను గుర్తించి కనీసం చదవడం, వ్రాయడం నేర్పిస్తాను.
+ కనీసం నలుగురిని చెడు అలవాట్ల నుండి మాన్పిస్తాను.

**<u>నా దేశాభివృద్ధి కోసం :</u>**

+ “కులం, మతం వ్యక్తిగతం”మొదట నేను భారతీయుడనని చాటుతాను.
+ ముందు నేను అభివృద్ధిచెంది, నా ద్వారా నా దేశాభివృద్ధికి కృషి చేస్తాను.
+ దేశ పౌరునిగా రాజ్యాంగ హక్కులతో పాటు ప్రాథమిక విధులను, బాధ్యతలను నిర్వర్తిస్తాను.

**<u>ఉద్యమాభివృద్ధి కోసం :</u>**

+ శిక్షణలో నేను నేర్చుకున్న విషయాలను ఒక నాయకునిగా అందరికీ చెప్పి అవగాహన కల్గిస్తాను.
+ నా గ్రామంలో ఉన్న నిరుద్యోగులను గుర్తించి సంస్థకి సమాచారం అందిస్తాను.
+ నాకు సమయం ఉన్నంతవరకు ఉద్యమాభివృద్ధిలో నా వంతు పాత్ర పోషిస్తాను.

ఆగష్టు 15, జనవరి 26, అక్టోబర్ 2, సెప్టెంబర్ 5, అక్టోబర్ 15, నవంబర్14 మొదలైన ముఖ్య జాతీయ దినములలో లీడ్ ఇండియా ర్యాలీని నిర్వహించి ఉద్యమం అందరికి అవగాహన అయ్యేలా నా వంతు కృషి చేస్తాను.

# లీడ్ ఇండియా 2020 ఫౌండేషన్ రసీదు

తేది: ………………… రసీదు నెం. ………………………………

నేను చి॥ / శ్రీ/ శ్రీమతి……………………………………… మాస్టర్ ట్రైనర్/ క్రియాశీల సభ్యుడిని ఐ.డి. నెం.………………రూ. 1/11/121 చి॥/శ్రీ/ శ్రీమతి………………………………………

గారి వద్దనుండి సాధారణ/ క్రియాశీల సభ్యత్వ రుసుము తీసుకున్నాను.

తీసుకున్నవారి సంతకం చెల్లించినవారి సంతకం

జిల్లా శాఖ…………………… కోడ్ ఎ.పి. / జిల్లా కోడ్ / ప్ర. సం॥ నెం.

రశీదు నెం.……………………

## లీడ్ ఇండియా 2020

**(2వ జాతీయ ఉద్యమం)**

## సభ్యత్వ దరఖాస్తు పత్రం

పూర్తి పేరు : తండ్రి/ భర్త పేరు :

వయస్సు : తరగతి వృత్తి :

ఫోన్ నెం. : ఇ–మెయిల్ ఐ.డి :

చిరునామా :…………………………… మం॥………………………………………

జిల్లా॥…………………… ఆం.ప్ర. పిన్. నెం.

శిక్షణ పొందిన తర్వాత మీలో కలిగిన మార్పులు……………………………………………………

మీరు ఎంచుకున్న లక్ష్యం ఏమిటి…………………………………………………………………

1. నేను (పేరు)………………………………లీడ్ ఇండియా……………………సభ్యునిగా నమోదు చేసుకొనుటకు కోరుచున్నాను.
2. నేను సాధారణ /క్రియాశీల సభ్యునిగా చేరదలచి రూ. 1/11/121 లీడ్ ఇండియా మాస్టర్ ట్రైనర్/ క్రియాశీల సభ్యులు శ్రీ / శ్రీమతి………………………, ఐ. డి. నెం. …………… / ..................................... School H.M. గారికి చెల్లించి నమోదు చేసుకున్నాను.
3. ఉద్యమ భావాలను నేను ఆచరిస్తూ "ఆచరణే ప్రచారంగా" అందరూ ఆచరించేలా చేస్తాను.
4. నేను ఏ సమయమందైనా సంస్థకు గాని, సంస్థ కార్యక్రమాలకు గాని మరియు ఉద్యమ భావానికి ప్రత్యక్షముగా గాని, పరోక్షంగా గాని వ్యతిరేకంగా ప్రవర్తించినా, మీరు తీసుకునే ఎలాంటి క్రమశిక్షణా/ చట్టపరమైన చర్యలకైనా నేను సంసిద్ధుడను. లీడ్ ఇండియా నియమ నిబంధనలకు లోబడి నా శాయశక్తులా కృషి చేయుదునని త్రికరణ శుద్ధిగా ప్రమాణం చేయుచున్నాను.

తేది: .................. సభ్యత్వం చేర్పించిన వారి సంతకం సభ్యత్వం పొందిన వారి సంతకం

**"మీ అభివృద్ధే దేశాభివృద్ధి" ఉద్యమంలో పాల్గొని, గ్రామీణ, నిరు పేద యువత, మహిళల, విద్య, ఆరోగ్య అభివృద్ధికి కృషి చేస్తానని నిరక్షరాస్యత, అవినీతి నిర్మూలనకు పాటుపడతానని జిల్లాకు లక్ష మంది చొప్పున ప్రతినపూనుదాం!**

## సభ్యుని ప్రతిజ్ఞ

**నేను (పేరు)......................................................................**

**గ్రామం/ వీధి.......................................మండలం.........................**

**జిల్లా..............................................**

Lead India 2020 రెండవ జాతీయ ఉద్యమానికి నాయకత్వం వహిస్తాను. ఇందులో భాగస్వామిగా రూ॥..................చెల్లించి సభ్యునిగా చేరాను. నేను అభివృద్ధి చెందుతూ, నా కుటుంబం, గ్రామం, ప్రాంతం రాష్ట్రం, దేశాభివృద్ధికి త్రికరణ శుద్ధితో పాటుపడుతూ ఈ ప్రతిజ్ఞను అమలు చేస్తాను.

1. నేను కుల, మత, భాష, ఇత్యాది భేదాలను పాటించను,
   మొదట భారతీయుడనని చాటుదును – భారతీయునిగా జీవించెదను.
2. నేను కనీసం పదిమందికి చదవడం, రాయడం, కనీస లెక్కలు, సంతకం నేర్పిస్తాను. బడికిపోనివారిని గుర్తించి బడికి వెళ్ళేలా నేను ప్రోత్సహిస్తాను. నిరక్షరాస్యతను నిర్మూలిస్తాను.
3. నేను నీతి, నిజాయితీతో జీవిస్తాను. అవినీతి లేని సమాజాన్ని నిర్మిస్తాను.
4. నేను విద్యుత్తు, నీరు, ఇంధనం, డబ్బు మరియు ఇతర సహజ వనరులను వృధా చేయకుండా పొదుపు చేస్తాను.
5. ఈ దేశ పౌరునిగా నా రాజ్యాంగ హక్కులతోపాటు ప్రాథమిక బాధ్యతలను నిర్వర్తిస్తాను.
6. నేను అభివృద్ధి చెంది, నా ద్వారా దేశం 2020 నాటికి అగ్రగామి కావడానికి కృషిచేస్తాను.

తేది: .........................                                                                                  సంతకం